నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 27, జనవరి 2026 16 పేజీలు





2 లో..

# పథకాల అమలులో..

# ప్రథమ స్థానం

## అన్ని వర్గాలకు ప్రయోజనం కల్పించిన రాజ్యాంగం

**విధినిర్వహణలో ప్రతిభ కనపరచిన వారికి ప్రశంసా పత్రాలు**

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. జిల్లాలోని 486 గ్రామాలలో 23 మండల కేంద్రాలలో ఐదు మున్సిపాలిటీల పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యాసంస్థల్లో

## ఎందరో త్యాగధనుల పోరాటం ఫలితంగా గణతంత్ర రాజ్యాంగం ఏర్పాటయింది

**నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



2వ పేజీలో..

నల్గొండ
ప్రభాతవార్త జనవరి 26
భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అయన నల్గొండ జిల్లా పరిషత్, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు



2 లో..

**సమగ్రాభివృద్ధే ధ్యేయం.. పారదర్శకంగా అర్హులకు**

# సంక్షేమ ఫలాలు

**జిల్లా సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యం**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్**

**ప్రజల బంగారు భవిత కోసం ప్రభుత్వం కృషి**

**గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎం. హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :
ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ ఆవరణలో స్థానిక సంస్థల ,రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు డా.బి ఆర్ అంబేడ్కర్ , మహాత్మా గాంధీ చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

# పచ్చని గ్రామాల్లో బెల్ట్.. మంటలు



2 లో..

**అడ్డగూడూరులో మద్యం సిండికేట్ రాజ్యం**

**ఒక్కో గ్రామంలో 10 బెల్ట్ షాపుల దందాపేదోడి జేబు ఖాళీ..**

**దందాదారుల ఖజానా నిండీవైన్స్ షాపుల నుంచే అక్రమ సరఫరా?**

**బ్రాండ్ బీరు షాపులో లేదు.. బెల్ట్‌లో మాత్రం ఉంది!**

**మద్యానికి బానిసలవుతున్న గ్రామీణ యువత**

**అధికారుల మౌనం వెనుక ఏముంది?**

**ఎక్సైజ్ చట్టాలకు అడ్డగూడూరులో సమాధి?**

**చర్యలు ఎప్పుడు? ప్రజల ప్రశ్నలు ఘోరం**

**అడ్డగూడూరులో బెల్టు మద్యం బీభత్సం!**

అడ్డగూడూరు, జనవరి 26 – ప్రభాతవార్త :
పచ్చని గ్రామాల్లో ఇప్పుడు పంటలు కాదు.. బెల్టు మద్యం దందానే పండుతోంది! అడ్డగూడూరు మండలంలోని 17 గ్రామాల్లో బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఒక్కో గ్రామంలో ఐదు నుంచి పది వరకు బెల్టు షాపులు వెలిసి, గ్రామీణ జీవితాన్ని మద్యపు మాయలో ముంచేస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
కూలీ చేసుకుని కుటుంబాన్ని పోషించే పేదోడే ఈ దందాకు ప్రధాన బలిగా మారుతున్నాడు. ప్రభుత్వ ధరకు లభించాల్సిన మద్యంపై అదనంగా

## పథకాల అమలులో ప్రథమ స్థానం

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేసి పలు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జాతీయ జెండాను ఎగరవేశారు. గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశాన్ని నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాధించిన అమరవీరులకు భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగ వేత్తలకు ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు. భారత రాజ్యాంగం వివిధ వర్గాలకు ముఖ్యంగా సమాజంలోని అణగారిన, అణచివేతకు గురైన వర్గాలకు ప్రయోజనం కలిగిందన్నారు. రాజ్యాంగం ప్రాముఖ్యతను కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో నాలుగు కోట్ల 32 లక్షల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందన్నారు. సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందజేసినట్లు తెలిపారు. 118 కోట్ల 41 లక్షల రూపాయల బోనస్ రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా ఎంతో మంది పేదలకు ప్రయోజనం కలిగిందన్నారు. ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ వరకు 53 వేల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. వానాకాలంలో రైతు భరోసా కింద ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున 2,87,238 రైతులకు 366 కోట్ల 50 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. భూమి ఆరోగ్య కార్డు పథకం కింద మట్టి నమూనాలను సేకరించి ఫలితాలను రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పలు పథకాలను అమలు చేసి ఎంతో మంది రైతులకు ప్రయోజనం కల్పించినట్లు తెలిపారు. 583 చెరువులు, కుంటలలో మూడు కోట్ల 32 లక్షల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. 456 పశువైద్య శిబిరాలు నిర్వహించి 25వేల పశువులకు ఉచితంగా చికిత్స అందిస్తూ జాతీయ కృత్రిమ గర్భధారణ పథకం కింద 20 లక్షల వ్యయంతో 52,000 పశువులకు ఉచితంగా కృత్రిమ గర్భధారణ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నియోజకవర్గానికి 3500 గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. గృహ జ్యోతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ ఎంతోమందికి లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. చేయూత పెన్షన్లు, ఇందిరా మహిళా శక్తి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వన మహోత్సవం, వడ్డీ లేని రుణాలు పథకాల ద్వారా ఎంతో మందికి ప్రయోజనం కలిగిందని తెలియజేశారు. మహిళా నిధి పథకం కింద బ్యాంకు ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 49 కోట్ల పదిలక్షల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అమ్మకు అక్షరమాల పథకం ద్వారా జిల్లాలో నిరక్షరాశులయిన 1, 81,000 మంది మహిళలను గుర్తించి చదువు నేర్పించడం జరిగిందన్నారు. మెప్మా పథకం ద్వారా మున్సిపాలిటీలలో కలిగిన ప్రయోజనాన్ని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, పథకం ద్వారా గత సంవత్సరము 22 వేల 702 మందికి శాస్త్ర చికిత్సలు అందించినట్లు తెలిపారు. జిల్లాలో 1209 పాఠశాలల్లో 1,48,379 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్టం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ విద్యాలయం గురించి తెలిపారు. హుజూర్నగర్ లో 126 కోట్లతో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుంది అన్నారు. జిల్లాలోని ఎత్తిపోతల పథకాలకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించి పునరుద్ధరణ పనులు పూర్తి గావించినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న వైద్య సేవలను తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రులు అందిస్తున్న సేవల వివరాలను తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రాంట్ల కింద రోడ్లు భవనాలు శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు 707 కోట్ల 61 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, పరిశ్రమలు శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను తెలిపారు. సాంఘిక సంక్షేమ, గిరిజన, వెనకబడిన తరగతుల సంక్షేమం శాఖల ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఖర్చు చేసిన వివరాలను ప్రయోజనం పొందిన లబ్ధిదారుల వివరాలను తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, వికలాంగుల, వయోవృత్తుల శాఖ, సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం లపై సమగ్ర సమాచారం అందించారు. ప్రజలకు మెరుగైన రక్షణ భద్రతను కల్పిస్తూ జిల్లా పోలీస్ శాఖ నిర్విరామంగా పనిచేస్తుందని కలెక్టర్ అన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వము అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందేలా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాన న్యాయమూర్తికి, శాంతి భద్రతలను కాపాడుతున్న ఎస్పీకి, వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. వివిధ శాఖల్లో ఉద్యోగులుగా పనిచేస్తూ విధి నిర్వహణలోప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఉత్తమ అవార్డులను అందజేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు. పలు పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా ఎస్పీ నరసింహ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ జాతీయ జెండాను ఎగరవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

---

## సమగ్రాభివృద్దే ధ్యేయంపారదర్శకంగా అర్హులకు సంక్షేమ ఫలాలు

### (మొదటి పేజీ తరువాయి..)

అనంతరం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై డీసీపీ ఆకాంక్ష్ యాదవ్‌తో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎస్పీ అక్షాంష్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, డి.ఆర్.ఓ జయమ్మ ,ఆర్డీఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.తదుపరి జిల్లాల్లో అర్హులైన వికలాంగులకు బ్యాటరీ వెహికిల్స్, ల్యాప్ టాప్స్, వీల్ చైర్స్ అందజేశారు.వివిధ పాఠశాల విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

మహాలక్ష్మి పథకం....మన జిల్లాలో ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులలో 1 కోటి 97 లక్షల మహిళా ప్రయాణికులకు 102 కోట్ల 79 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనదని,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికారత మరియు వంట గ్యాస్ సిలిండర్లను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు ఎల్ పిజి సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 27 వెల 981 మందిని మహాలక్ష్మి ్మ పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 5 లక్షల 56 వేల 172 సిలిండర్ల ను అందచేసి 17 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తమును వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని వివరించారు.గృహజ్యోతి పథకం...గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 96 కోట్ల 96 లక్షల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 50 వేల 568 మంది వినియోగదారులకు మార్చి 2024 నుంచి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది.రైతు భరోసా:రైతుభరోసా పథకం క్రింద ఎకరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని,ఈ ఆర్థిక సంవత్సరలో 2 లక్షల 33 వేల 418 మంది రైతులకు 306 కోట్ల 46 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడము జరిగిందని,రైతుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి, పంట ఋణ మాఫీ 2024 ప్రకారం మన జిల్లాలో పంట ఋణాలు తీసుకున్న 77 వేల 660 మంది రైతులకు 628 కోట్ల 72 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగిందని, రైతు బీమా పథకం ద్వారా మన జిల్లాలో 202526 సంవత్సరములో మరణించిన 186 మంది రైతుల కుటుంబాలకు 9 కోట్ల 30 లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగిందని,ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా జిల్లాలోఇప్పటివరకు 21 విడుతలలో పెట్టుబడి సహాయ నిమిత్తము మొత్తం 462 కోట్ల 64 లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్యాకేజీ ద్వారా మన జిల్లాలోని యం.తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, గుండాల, ఆలేర్, ఆత్మకూర్, వలిగొండ, చౌటుప్పల్ , నారాయణపూర్ మండలాలకు సంభందిత డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ద్వారా 1 లక్ష 65 వేల 500 ఎకరములకు సాగు నీరు అందించుటకు ప్రతిపాదించ బడినవియన్నారు. ఇప్పటివరకు ఈ ప్యాకేజీ పనులు 671 కోట్ల రూపాయలతో వ్యయంతో 60 శాతం పనులు పూర్తి అయినవన్నా రు.జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన గంధమల్ల జలాశ్నయ నిర్మాణము కొరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినారు. ఇట్టి జలాశయ నిర్మాణము 1.41 టి ఎం సి ల నీటి సామర్థంతో 358 కోట్ల 16 లక్షల రూపాయలతో ఒప్పందం చేయడం జరిగిందని,సదరు జలాశ్నయ భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 56 వేల ఎకరాల ఆయకట్టు , 50 చెరువులను నింపడానికి వీలవుతుంది.ఇప్పటివరకు 27 కోట్ల 53 లక్షల రూపాయలు పరిహారము చెల్లింపుకు నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. భునియాదిగాని, పిల్లాయిపల్లి , ధర్మారెడ్డి కాలువలు, , భునియాదిగాని కాలువ నిర్మాణము పూర్తి చేయు టకు 195 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది . చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. భూసేకరణ వివిధ దశలో ఉన్నది.పిల్లాయిపల్లి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 58 కోట్ల 30 లక్షల రూపాయలతో ఒప్పందం జరిగింది.

---

## ఎందరో త్యాగధనుల పోరాటం ఫలితంగా గణతంత్ర రాజ్యాంగ ఏర్పాటయింది

### (మొదటి పేజీ తరువాయి..)

ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియాను 1950 నుండి రిపబ్లిక్ గా చేయడం జరిగిందని ,ఆ రోజు నుండి రాజ్యాంగాన్ని అమలు చేసుకోవడం జరుగుతున్నదని, దాని గుర్తుగానే గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు .భారత దేశ స్వాతంత్రం ఎందరో త్యాగదనుల ఫలితం అని ఈ సందర్భంగా వారందరికీ ఆయన నివాళులర్పించారు. గణతంత్ర దేశంగా రూపు తీద్దుకున్న భారత దేశంలో పేద ప్రజల సంక్షేమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద ప్రజలందరికీ అందించేలా ఉద్యోగులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్రానికి ఫలితం ఉంటుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, డిసిసి బ్యాంక్ సీఈవో, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, ఇతర అధికారులు, ఉద్యోగులు ,తదితరులు ఉన్నారు.

---

## పచ్చని గ్రామాల్లో 'బెల్ట్' మంటలు!

### (మొదటి పేజీ తరువాయి..)

రూ.20 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తూ, బెల్టు షాపులు పేదోడి జేబుల్లో చిల్లులు పెడుతున్నాయన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఫుల్ బాటిల్‌పై రూ.100 నుంచి రూ.120 వరకు దండుకుంటున్నారన్న ఆరోపణలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి.

**వైన్స్ షాపులే దందాకు అడ్డాగా?**

మద్యం షాపుల్లో దొరకని కొన్ని డిమాండ్ ఉన్న బ్రాండ్లు బెల్టు షాపుల్లో మాత్రం సులభంగా లభిస్తున్నాయన్న విషయం అనుమానాలకు తావిస్తోంది. షాపులో లేని బీరు.. బెల్ట్‌లో మాత్రం ఎలా దొరుకుతోంది? అన్న ప్రశ్నలు సామాన్యుల నోట వినిపిస్తున్నాయి. దీని వెనుక వైన్స్ షాపులు–బెల్టు షాపుల మధ్య అవగాహన ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.మండలంలో ఉన్న రెండు వైన్స్ షాపులు పరస్పర అవగాహనతో ఒకే సిండికేట్‌గా మారి మద్యం సరఫరా, ధరలు, పంపిణీని తమ గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఆరోపణలు రాజకీయంగా కూడా చర్చకు దారి తీస్తున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ, అక్రమార్కులు కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**యువత భవితకు చీకటి**

ఈ అక్రమ మద్యం దందా కారణంగా గ్రామీణ యువత మద్యానికి బానిసలవుతూ జీవితంలో స్థిరపడలేకపోతున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుల పాలై కుటుంబాలు ఛిద్రమవుతున్నాయని, గ్రామాల్లో ప్రశాంతత కరవవుతోందని ఆరోపిస్తున్నారు.

**ఎక్సైజ్ మౌనం.. అనుమానాలకు తావు**

ఇంత బహిరంగంగా బెల్టు మద్యం అమ్మకాలు సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. చట్టాలు పుస్తకాలకే పరిమితమయ్యాయా? అన్న ప్రశ్న ప్రజల్లో గట్టిగా వినిపిస్తోంది. అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ముదిరుతున్నాయి.అక్రమ మద్యం దందాపై వెంటనే దాడులు చేసి, సిండికేట్‌ను ఛేదించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే గ్రామీణ సమాజం పూర్తిగా మద్యపు ముప్పులో చిక్కుకునే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి, మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. గణతంత్ర దినోత్సవం మన దేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గొప్ప రోజు అని, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడోత్సవాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసిన అదే గ్రామానికి చెందిన మర్రి గోపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు మర్రి జలంధర్ రెడ్డి, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, విద్యా కమిటీ మాజీ చైర్మన్లు, యువజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌లో...

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేసి జాతీయగీతాలాపన చేశారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్ లకు దూరంగా ఉండి, చక్కగా చదువుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. తాను కూడా ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి రాజ్యాంగం కల్పించిన అవకాశంతోనే గ్రామ ప్రథమ పౌరుడిగా ఎదిగానని గుర్తుచేశారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులను పాటిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాట వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన బహుమతులను అందజేశారు. అదేవిధంగా శివాజీ ఫౌండేషన్ సభ్యుడు మదర్ మోహన్ మాట్లా డుతూ పాఠశాల అభివృద్ధిలో తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఈఏడాది నుండి పదో తరగతి వార్షిక ఫలితాల్లో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 5,016 నగదు అందజేస్తానని ప్రకటించారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, శివాజీ ఫౌండేషన్ సభ్యులు మదన్మోహన్, యాదగిరి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







### పిట్టంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..

చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సెల్యూట్ చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జరిగిన సమావేశంలో గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు సర్పంచ్ అందే అండాలు రాములు సొంత డబ్బులతో కొనుగోలు చేసిన బహుమతులు అందజేశారు. అనంతరం ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికైన అందే అండాలు రాములు, ఉపసర్పంచ్ నారగోని నాగరాజు, వార్డు సభ్యులను ఆయన ఉపాధ్యాయులతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శైలజ, ఉపాధ్యాయులు జయంతిమాల, దయాకర్, అంగన్వాడీ టీచర్స్ పరమేశ్వరి, పావని, వాలంటీర్ లావణ్య, విద్యాకమిటి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బొంగోనిచెర్వు గ్రామంలో...

చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఆట పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన వెలిమినేటి వినయ్ రెడ్డి (చింటు) జ్ఞాపకార్థంగా ఆయన మాతృమూర్తి వెలిమినేటి మంగమ్మ కొనుగోలు చేసిన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య, ఉపసర్పంచ్ సాయికృష్ణా రెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### సుంకెనపల్లి బీజేపీ కార్యాలయంలో...

చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. జాతీయ జెండాకు వందనం చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్య క్రమంలో బూత్ అధ్యక్షులు దేవనబోయిన మహేష్ యాదవ్, బల్గూరి వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ కొసనం శేఖర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు చెన్నోజు సాయికిరణ్ చారి, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌమ్య విద్యామందిర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకల్లో పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్ పాల్గొని భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి, పతాకానికి వందనం చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 1950 జనవరి 26 నుంచి మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని.. అప్పటి నుంచి భారత్ ఒక గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. ఆ చారిత్రాత్మక క్షణం నుంచే రాజ్యాంగం దేశానికి మార్గ నిర్దేశం చేస్తోందని తెలిపారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో దేశాన్ని నడిపిస్తోందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు... మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, సుసంపన్నమైన మన వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే మన బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినం అని వివరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులు పాఠశాలలో నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అంతకు ముందు విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేత పట్టుకుని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు. పలువురు విద్యార్థులు మహనీయుల వేశధారణల్లో, మువ్వన్నెల దుస్తుల్లో ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు ఆనంది, వర్షిత, ప్రణీత్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# న్యూ విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నకిరేకల్. ప్రభాతవార్త. జనవరి 26**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులచే నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించడం జరిగినది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా. ప్రిన్సిపాల్ అశోక్ సార్ డైరెక్టర్ సార్లు విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఘనంగా వేడుకలు న్యూ విజన్ పాఠశాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో. ప్రిన్సిపాల్ తో సహా డైరెక్టర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొనడం జరిగింది

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవా ర్త**



మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రమైన కట్టంగూరులో తొలుత పోలీస్ స్టేషన్ వద్ద కట్టంగూర్ ఎస్.ఐ మునుగోటి రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ ఏ.పుష్పలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ బి.శ్వేత, కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కేజీబీవీలు ఎస్ఓ నీలాంబరి, కట్టంగూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దిమ్మె వద్ద అధ్యక్షులు చిక్కు శేఖర్, చైర్మన్ పిఎసిఎస్ లో బండ మల్లారెడ్డి జాతీయ జెండాలను ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, డిప్యూటీ తాహశీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్, ఆ గ్రామ పంచాయతీల సర్పంచులు ముక్కాముల శ్యామల శేఖర్, బెల్లి సుధాకర్, వల్లపు వెంకట్ నారాయణరెడ్డి, ఇప్పలపల్లి అనితా శ్రీనివాస్, తేలు సత్తయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వడ్డే మాధవి సైదిరెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, తోటకూరి జలజ యాదయ్య, దార సత్తెమ్మ బిక్షం, పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్, మాద మమత సైదులు తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచులు గడుసు శంకర్ రెడ్డి, గద్దపాటి దానయ్య, దోమల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీలు గట్టిగొర్ల సత్తయ్య, ఐతగోని నర్సింహగౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గాజుల బుచ్చమ్మ, మర్రి రాజారత్నం, పోగుల చంద్రయ్య గౌడ్, పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, అయితగోని నరసింహగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్న గౌడ్, గోషిక అంజన్ కుమార్, కానుగు లింగయ్య, అయితగోని సైదులుగౌడ్, మద్దెల గణేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం



నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త

:ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘిస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. సోమవారం నడిగూడెంలో ఏర్పాటుచేసిన విలేఖరులసమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో ప్రజాస్వామ్య విలువలు ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు కనిపించినప్పటికీ, ఆచరణలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ముఖ్యంగా పోలీస్ లాకప్ డెత్ ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, దళితులు, పేదలు, బలహీన వర్గాలే లక్ష్యంగా మారుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఏ నేరం రుజువు కాకముందే, కోర్టు తీర్పు లేకుండానే లాకప్‌లో యువకులు ప్రాణాలు కోల్పోతే అది చట్టపాలనగా పరిగణించాలా? లేక రాజ్యాంగం ఓటమిగా భావించాలా? అని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి జీవించే హక్కు ఇస్తే, ప్రభుత్వం ప్రజల ప్రాణాలపై అధికారం చెలాయిస్తున్నట్లుగా పరిస్థితి మారిందని అన్నారు. కోదాడ నియోజకవర్గానికి చెందిన కర్ల రాజేష్ అనే యువకుడు సీఎంఆర్‌ఎఫ్ రికవరీ అంశంలో పోలీసుల అదుపులో హింసకు గురై మృతి చెందడం తీవ్ర దుర్ఘటనగా పేర్కొన్నారు. తన పేరును ఒప్పించేందుకు అమాయకుడైన యువకుడిపై హింస చేయడం అంగీకరించరానిదని, ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై న్యాయం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ‘చలో ధర్నా కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన వచ్చిందని, అయితే ప్రభుత్వం ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. సీఎంఆర్‌ఎఫ్ విషయంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన తప్పులపై సంబంధిత వ్యక్తులు ఇప్పటికే చట్టపరమైన శిక్షను అనుభవిస్తున్నారని తెలిపారు. అయితే అదే ముసుగులో ఒక అమాయక యువకుడిని హింసించి చంపడం అన్యాయమని అన్నారు. ఇకపై కోదాడ నియోజకవర్గంలో సామాన్య ప్రజలపై అక్రమ కేసులు పెట్టినా, దళితులపై దాడులు జరిగినా, రాజకీయ ఒత్తిడితో పోలీసులు వ్యవహరించినా తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లలో నమోదు అవుతున్న ప్రతి కేసు, సెక్షన్లు, ఆధారాలు, ఆదేశాలపై సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని తెలిపారు.అక్రమంగా వ్యవహరించిన అధికారులపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తామని, అప్పుడే యూనిఫాం కాదు, చట్టమే మాట్లాడుతుందని అన్నారు. బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని రక్షించుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే మౌనంగా ఉండబోమని, హక్కులను లాక్కుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది హెచ్చరిక కాదని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా తీసుకున్న ప్రజాస్వామ్య ప్రతిజ్ఞ అని బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు దున్న సుధాకర్, భోనగిరి ఉపేందర్, గుండు శ్రీను, లింగరాజు, మహేష్, రఫీ, వీరబాబు, జలీల్, వల్లెపు శ్రీనివాస్, తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలి

అనంతగిరి జనవరి 26 ప్రభాత వార్త:

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలని మండల తహసిల్దార్ హిమబిందు,ఎంపీడీవో హరిసింగ్ అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా 20 గ్రామాల్లో వాడవాడలా పాఠశాలలో,సచివాలయాలు,వివిధ ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉన్న ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు.ప్రధానంగా మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవము ఘనంగా నిర్వహించారు.ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించార ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం,అహింస,శాంతి, సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ



నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో వివిధ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు విద్యార్థులు భరతమాత ,నేవీ మిలటరీ, పోలీస్, నౌక, వాయు సేన ,అధికారులుగా వేషధారణలో పాల్గొనడం ఆకట్టుకుంది. జాతీయ జెండా మూడు రంగులను పోలిన దుస్తులను ధరించిన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ బుస మహేష్ ప్రిన్సిపల్ బుస్సా సులోచన అందజేశారు . పదో తరగతి వార్షిక ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్, సైదులు, రాంబాబు, లక్ష్మి, భవాని, నిషిత, రజియా, స్వప్న ,నాగమణి, వీర కుమారి, జ్యోతి, విజయ, మల్లిక,సాజిదా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన వల్లెపు శ్రీను ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల నర్సి రెడ్డి వెల్లడించారు. సోమవారం ఆయన పార్టీ నాయకులతో మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినందుకు పార్టీ నుండి శ్రీను ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ లో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసిన పార్టీ నాయకులను విమర్శించిన పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామం లో కాంగ్రెస్ పార్టీని ఎవరూ వీడలేదని గతంలో టిడిపి, టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరి తిరిగి టిఆర్ఎస్ పార్టీ లోకి వెళ్లారని వారి తో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నాయకత్వంలో గ్రామం ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పందిరి కళావతి వెంకటరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, మండల కార్యదర్శి వేపూరి సుధీర్, మాజీ ఎంపిటిసి గుండు శ్రీను, నాయకులు పల్లపు శ్రీను, గుండు విజయ గుండు విజయ రామారావు, శ్రీరాముల శ్రీను ,కత్తి విజయ్ ,సోమనబోయిన అంజయ్య ,పల్లపు గోపాల్, షేక్ జలాలుద్దీన్, తరుణ్ రెడ్డి ,శ్రీకాంత్, దినేష్ ,విజయ్, సామద్ ,ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరిక

నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త:

గులాబీ జెండా నే రాష్ట్రానికి శ్రీ రామ రక్ష అని కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు వల్లపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఎవరు అడిగినా అడగకపోయినా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిపారన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, సాగునీరు, తాగునీరు వంటి ఎన్నో పథకాలు అమలు చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు.టీఆర్ఎస్ పాలనలో ఎండాకాలంలో కూడా చెరువులు నిండుకుండలాగా కనిపించేవని, కానీ నేడు వర్షాకాలం వచ్చినప్పటికీ చెరువులకు నీరు చేరుతున్న దాఖలాలు కనిపించడం లేదని విమర్శించారు.కేసీఆర్ ప్రభంజనంలో ఎలాగైనా గెలవలేమని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ, మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చలేదని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన అనేక సంక్షేమ పథకాలను కూడా కొనసాగిం చడం లేదని ఆరోపించారు. పాలనను మరచిపోయి కమీషన్ల పై దృష్టిపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోయిందని అన్నారు. .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్,అనంతుల మహేశ్,వెంకన్న,వీరబాబు,మేకల గంగరాజు,రఫీ,సతీష్ పాల్గొన్నారు.




## ప్రశంసా పత్రం అందజేత

నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త:



విధి నిర్వహణలో ప్రతిభ కనపరచిన నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేస్తున్న జి. విజయశ్రీ సోమవారము జిల్లా కలెక్టరేట్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనపరిచినందుకుగాను ఈ అవార్డును అందుకున్నారు. ఆంగ్ల లెక్చరర్ గా ఎంతోమంది విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగేందుకు, ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు విజయ శ్రీ చేసిన కృషి ఎనలేనిది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తూ పేద విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా చక్కటి విద్యా బోధన చేసినందుకుగాను ప్రతిభను గుర్తించి అవార్డు ప్రకటించారు. అవార్డు రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో సోమవారం జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు విజయశ్రీని పట్టు శాలువతో ఘనంగా సన్మానించారు. మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ప్రశంసా పత్రము అందజేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా ఎస్పీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నడిగూడెం, జనవరి 26, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారము ఘనంగా జరిగాయి. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేసి వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలియజేశారు. తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, ఎంఈఓ ఉపేందర్ రావ్, వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్, విద్యుత్ శాఖ ఏఈ గణేశ్, సింగిల్ విండో సీఈవో కరుణాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్, గురుకుల పాఠశాల సీనియర్ వైస్ ప్రిన్సిపల్ జి. విజయశ్రీ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా రాణి, పశు వైద్యాధికారి అఖిల, గ్రంథాలయ అధికారి సర్వయ్య, సిరిపురం పశువైద్యాధికారి రవికుమార్, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం.

**త్రిపురారం, జనవరి 26. ప్రభాతవార్త:.**

రెవెన్యూ శాఖలో ప్రభుత్వ ప్రాధమ్యాలను గుర్తించి ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలను అందించిన అధికారులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలెం పాటి ప్రశోశా పత్రాలు అందజేశారు. మండలంలోని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గుండెబోయిన సైదులు యాదవ్, బ్రహ్మదేవర సంతోష, మాటూరు గ్రామ పాలనాధికారి పల్లె రవికుమార్ లను సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేయడం అభినందనీయమని మండల ప్రజలు అభిలషించారు. రెవెన్యూ సదస్సులతోపాటు ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ పరంగా చేపట్టిన పలు కార్యక్రమాలను తహశీ ల్దార్ గాజుల ప్రమీల ఆధ్వర్యంలో సమర్ధవంతంగా అమలు చేసినందుకు వారికి ఈ పురస్కారం



దక్కినట్లు తెలిపారు. అదేవిధంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ చండూరు నాగేంద్రకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ పశు వైద్యులుగా జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ పురస్కారం తమబాధ్యతలను మరింత పెంచిందని పురస్కార గ్రహీతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## బుద్ధవనం బౌద్ధ వారసత్వ అద్భుత నిర్మాణం

**.. నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 26**

ప్రకృతి వ్యవసాయ నిపుణులు నాగరత్నం నాయుడుగణతంత్ర దినోత్సవం సందర్భంగా, బుద్ధవనం ప్రత్యేకాధికారి, మల్లేపల్లి లక్ష్మయ్య. ఆహ్వానం మేరకు బుద్ధవానాన్ని సందర్శించిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణులు నాగరత్నం నాయుడు . వీరురంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో కౌడిపల్లి వద్ద ప్రకృతి వ్యవసాయం చేస్తూ అంతర్జాతీయంగా పేరుగాంచారు.సోమవారం బుద్ధ వనం లోని బుద్ధపాదలకు పూలను సమర్పించిన అనంతరం బుద్ధ వనంలో పలు విభాగాలలో ఉన్నటువంటి పచ్చదనాన్ని ఆయన పరిశీలించారు. ఆయనను బుద్ధవనం ఎగ్జిక్యూటివ్



ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవి చంద్రలు బుద్ధవనం కండువాల తో బ్రోచర్లతో సత్కరించారు.వీరితోపాటు బుద్ధవనం డి.ఈ. శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## సేవకు లభించిన ఉత్తమ బహుమానం

**హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరి 26, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో రెండు సంవత్సరాలుగా మండల విద్యాశాఖను ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అహర్నిశలు శ్రమిస్తూ, సేవలందిస్తూ జిల్లా ఉన్నతాధికారుల ప్రశంసలను అందుకుంటూ ముందుకు సాగుతు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి మండల విద్య అధికారిగా పదోనతి పొంది మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసి మండలాన్ని జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఏం ఈ ఓ కొనమంచిలి శ్రీనివాస్ కి ఉత్తమ గౌరవం లభించింది 77వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ మండల విద్య అధికారిగా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రశాంస పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా ఏం ఈ ఓ ని ఉపాధ్యాయ సంఘాలు నాయకులు యువకులు ప్రజలు



అభినందనలు తెలిపారు. అదేవిదంగా స్థానిక సర్పంచ్ పగడాల పునమ్మ సైదులు అభినందనలు భవిష్యత్తులో ఇంకా రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని అభినందించారు

## తహల్దార్ కృష్ణయ్యకు ఉత్తమ అవార్డు

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి26**



మండలంలోని తహసిల్దార్ రెవిన్యూ శాఖలోచేపట్టిన సేవలకు గుర్తించిన ప్రభుత్వము నిడమనూరు తహసిల్దార్ కృష్ణయ్యకు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవము సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఉత్తమ అవార్డు అందుకున్నారు రెవిన్యూ శాఖలో సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకున్న తాసిల్దార్ ను పలువురు అధికారులు, నాయకులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు అందుకున్న తహసిల్దార్ మాట్లాడుతూ తమ బాధ్యతలను మరింత పెంచిందని అన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## భారీ తిరంగా జెండాతో విద్యార్థుల గణతంత్ర దినోత్సవ ర్యాలీ

జాజిరెడ్డిగూడెం (అర్వపల్లి), జనవరి (ప్రభాత వార్త): సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ తిరంగా జెండాతో ఆకట్టుకునే ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో దేశభక్తిని చాటారు. ప్రధాన రహదారిపై నిర్వహించిన ఈ ర్యాలీలో పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ భావాలను ప్రజల్లో నింపారు. దేశభక్తి నినాదాలతో మార్మోగిన ర్యాలీ అందరి మనసులను ఆకట్టుకుంది.

## దేశభక్తి, క్రమశిక్షణే లక్ష్యంగా సెయింట్ జోసెఫ్ పాఠశాల

**ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 26**

సెయింట్ జోసఫ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేశభక్తి భావాలతో ఉత్సాహంగా సాగింది.పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ లలితా శ్యామల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారత జాతీయత, దేశభక్తి, అభివృద్ధి, క్రమశిక్షణ వంటి విలువలను విద్యార్థులు జీవితాంతం పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, మార్చ్ పాస్ట్, పిరమిడ్ ప్రదర్శనలతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు.అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో అత్యున్నత కార్యదక్షతతో పాటు నిబద్ధత ప్రదర్శించిన ఉపాధ్యాయులు శివకుమార్, మల్లేశ్వరి లకు పాఠశాల యాజమాన్యం ప్రతిభా పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఫాదర్ మధుబాబు, సిస్టర్ శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రిపురారం,జనవరి 26. ప్రభాతవార్త:.**



భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థ లలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ, భారత రాజ్యాంగం విశేషాలను వివరించారు. తహశీ ల్దార్ కార్యాలయంలో తహశీ ల్దార్ గాజుల ప్రమీల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, మండల మానవ వనరుల కేంద్రంలో ఎంఈవో రమావత్ రవి నాయక్, స్త్రీ శక్తి భవనంలో ఏపీఎం నాగేందర్, ఉపాధి హామీ పథక కార్యాలయంలో ఏపీవో శ్యామల, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కైగూ రి నరేష్, ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఈ కేశవ్ నాయక్, విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ అ డావత్ బాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్, పశు వైద్యశాలలో మండల పశువైద్యులు డాక్టర్ చండూరి నాగేంద్ర, కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్, స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానంలో డాక్టర్ లింగయ్య, అంజ న పల్లి పశువైద్యులు డాక్టర్ సంకల మద్ది శశికళ, పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ ప్రియాంక, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బైరం లక్షీ ్మ కృష్ణ, స్థానిక ఫాక్స్ కార్యాలయంలో సీఈవో కొరివి నర్సయ్య లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో. భారత77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని పలు గ్రామపంచాయతీలు, అంగన్ వా డీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, పశువైద్యశాలలు, విద్యుత్ ఉపకేంద్రాలు తదితర ప్రభుత్వ కార్యాలయంలో సోమవారం ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, స్థానిక సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ పాఠశాల లో క్రీడలు, వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణ నిలిచారు.

## సాగర్ సందర్శించిన సబ్ కలెక్టర్

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త జనవరి, 26:**



నాగార్జునసాగర్ ను సోమవారం నాడు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ జలాశయంలో లాంచీలో విహరించారు. అనంతరం నాగార్జునసాగర్ డ్యాం ను, బుద్ధ వనాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధ వనం లోని మహా స్తూపములో ఉన్న ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం కండువాలతో వారిని సత్కరించారు. వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ అధికారి దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చింతపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తీదేడు గ్రామానికి చెందిన మర్రు పాండురంగారావు తీదేడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు 50,000 వేలరూపాయలతో బూట్లను సొంత నిధులతో అందజేశారు. గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్, మర్రు పాండురంగారావు, ఉప సర్పంచ్ ఇడమోని వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, సోనాగంటి



గోవర్ధనాచారి, వులుపల శేఖర్‌రెడ్డి విద్యార్థుల కు బూట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, మోర కిరణ్, మర్రు మీనా రావు, కొరివి యాదగిరి, ఇడమోని శంకర్, సందే బిక్షం, ఉపాధ్యాయులు, వాసుదేవరెడ్డి, పద్మ, దేవ కుమార్, శ్రీరాములు, రాం రెడ్డి, విష్ణుకాంత, శ్రీరాములు, గ్రామ, పెద్దలు, ప్రజలు, యువకులుతది తరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం పునాది

**కొండమల్లేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి, చింతకుంట్ల, పెండ్లి పాకల గ్రామాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న అడిశర్లపల్లి గ్రామంలో సర్పంచ్ పందుల వెంకటయ్య, చింతకుంట్ల గ్రామంలో సర్పంచ్ కావటి వెంకటేష్, పెండ్లిపాకల గ్రామంలో సర్పంచ్ బోయిన శేఖర్ జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ నిర్మాణంలో డాక్టర్



అంబేద్కర్ చేసిన అసమాన కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం సమానత్వం ప్రజాస్వామ్యం పై అంబేద్కర్ ఆలోచనలు ఇప్పటి తరాలకు ప్రభుత్వాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి అని అన్నారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పాలకవర్గాలతో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ సెక్రటరీలు సరస్వతి, కృష్ణ, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్, ఉపసర్పంచులు గడ్డం జ్యోతి, బాలకృష్ణ, వారికృష్ణ, వెంకులు, నారయ్య, వెంకటయ్య, యాదగిరి, వినోద్, వార్డు సభ్యులు భూతరాజ్ లక్ష్మయ్య, కూర దేవేందర్, సత్యనారాయణ రెడ్డి, వెంకటమ్మ, సురేష్, సరిత, స్కూల్ హెచ్‌ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కూర సాలయ్య, రావుల వెంకటయ్య, పిల్లి శ్రీను, గుండాల గిరి, రావుల సైదులు, మూడవత్ పాండు, మూడవత్ శంకర్, మూడవత్ వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ కు సన్మానం....

**చండూరు, జనవరి 26, ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల కస్తాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సందీప్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-3 ఫలితాల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించిన సందర్భంగా, సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శిగా తక్కువ సమయంలో విధులు నిర్వర్తించిన అందరితో కలుపుగోలుగా ఉంటూ తమ యొక్క సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచడంలో సందీప్ సఫలమయ్యారని అన్నారు. వారు ఏ స్థాయిలో ఉన్న ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు దోటి శ్రీనివాస్, బొమ్మరబోయిన కవిత, ఆములూరి అశోక్, బొమ్మరబోయిన పావని, మాజీ సర్పంచ్



బొమ్మరబోయిన వెంకటేశం, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మరబోయిన రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిరెడ్డి గూడెం లో గణతంత్ర వేడుకలు

**చింతపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**



గణతంత్ర దినోత్సవ వేడుకలు సాయిరెడ్డిగూడెం పాఠశా లలో ఘనంగా నిర్వ హిం చారు. క్రీడల్లో గెలుపొం దినవారికి బహుమతులను అంద జేశారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ ఆటల్లో బొడ్డు శేఖర్ ఆధ్వర్యంలో క్రికెట్‌లో మొదటి బహుమతి 15 వేల రూపాయలను సాయిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలకు కలర్ ప్రింటర్ డొనేట్ చేయడం జరిగింది. రెండో బహుమతి గండేటి శివ 3000 రూపాయలు విద్యార్థులకు ఉపయోగపడే పరీక్ష ఫ్యాడ్ నోట్ పుస్తకాలు పెన్నులు బహుకరించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండేటి వెంకటయ్య, ఉపసర్పంచ్ గాడిదల సోమమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బాజేపల్లి నాగమణి, మాజీ సర్పంచ్ కేశగోని రవీందర్, ప్రధానోపాధ్యాయులు బసవరాజ్ శ్రీనివాస్, గడ్డం కవిత, పాల్గొన్నారు.

## ఆర్ డి ఓ కు ఉత్తమ ఎన్నికల అధికారి పురస్కారం.

**చండూరు, జనవరి 26, ప్రభాతవార్త:**



జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో ఓటరు నమోదు, ఓటరు అవగహన, ఎన్నికల నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచ్చినందుకుగాను చ ఆర్‌డిఓ వందనపు శ్రీదేవికి మునుగోడు నియోజకవర్గస్థాయి ఉత్తమ అవార్డును రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని చేతుల మీదుగా అందజేశారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు



**చింతపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**

ఉత్తమ సేవలు అందిస్తేనే గుర్తిపు లభిస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు..సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న చెట్టిపల్లి ప్రశాంత్ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రోత్సహించినందుకు, కొత్త ఓటర్ల నమోదు, సుగమమైన ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించినందుకు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రశంసా పత్రన్ని ఆర్డీవో రమణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ సోమవారం అందచేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయడంలో, ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచడంలో అంకితభావానికి, కృషికి ఎన్నికల సంఘం ఈ గుర్తింపు ద్వారా ఉత్తమ సేవలను అభినందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాదవరెడ్డి, డిపిఓ అయూబ్, ఎస్ హెచ్‌పి హరీష్ రెడ్డి, తదితరులు వున్నారు.

# మునుగోడు వార్త

## వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొండమల్లేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండలంలోని 27 గ్రామాలతోపాటు వాడవాడలా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వర్ణలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నరేందం, కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్, రైతు సేవా సహకార సంఘం, విద్యుత్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వివిధ అంగన్వాడీ కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలు, అంబేద్కర్ చౌరస్తా, శ్రీ వాసవి కళ్యాణమండపం, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ డాకు నాయక్, ఉపసర్పంచ్ కోడిదల పద్మ వెంకటయ్య, సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి, మండల వైద్యాధికారి ఉషారాణి, మండల విద్యాధికారి నాగేశ్వరరావునాయక్, విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ బాల్య నాయక్, కేసాని లింగారెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, దాచేపల్లి నరేందర్, కోట్ల జగదీశ్, ఆయా గ్రామ పంచాయతీల నూతన పాలక మండలివర్గం, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**చండూరు, జనవరి 26, ప్రభాతవార్త:**



చండూర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సీనియర్స్ అండ్ జూనియర్స్‌లో గెలిచిన విజేతలకు మెమెంటోస్, ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశం, చండూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గానుగు శ్రీనివాసులు, కారింగు రామ్మూర్తి, మన్న మల్లికార్జున్, మాదగోని శ్రీనివాసులు, భూతరాజు దశరథ, భూతరాజు వేణు, విజేతలు పగిల గణేష్, బూతురాజు, సాయి కృష్ణ, గానుగు భానుతేజ, మారగోని భరత్, సెంగెపు అభినవ్, బోయపల్లి సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ పాఠశాలలో గణతంత్ర వేడుకలు

**చండూరు, జనవరి 26, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీలో గల గాంధీజీ విద్యా సంస్థలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చండూరు మున్సిపాలిటీలో గల ప్రధాన రహదారుల వెంట భారీగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ప్రదర్శించారు. పాఠశాల ఆవరణంలో జాతీయ జెండాను డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషదారులతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ విద్యసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఉపాధ్యాయులు పాలకూరి కిరణ్, కందుల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ కె ఎం ఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో బైక్ ర్యాలీ

**నకిరేకల్. ప్రభాతవార్త. జనవరి 26**

సోమవారం నాడు నకిరేకల్ పట్టణంలో బి జె పి మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చి అమలుకుంటున్న నాలుగు లేబర్ కోడ్ లు విత్తన విద్యుత్ సవరణ వివిజి రాంజీ కార్మిక రైతు గ్రామీణ పేదలకు కష్టజీవులకు తీవ్ర వ్యతిరేకమైన బిల్లును రద్దు చేయాలని బిజెపిని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలుపడం జరిగింది. కేంద్రంలో బీ జే పీ నాయకత్వంలో ఉన్న మైనారిటీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రజా వ్యతిరేక బిల్లులను ఆమోదిస్తూ దేశ ప్రజలకు,రైతులకు, కార్మికులకు తీవ్ర అన్యాయం తల పెడుతుందని ఇలాంటి ప్రజా వంచనకు పూనుకుంటున్న బీ జే పీ కి ప్రజలు తగిన సమయంలో సరియైన బుద్ధి చెపుతారని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ.ఐ.కె.ఎం.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి అన్నారు. , బీ జే పీ అధికారంలోకి వచ్చిన ఈ 12 సంవత్సరాల కాలంలో ఒక్క ప్రజానుకూల బిల్లులను,చట్టాలను తేకపోగా,ప్రజలు వివిధ రూపాలలో పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడమే గొప్ప విజయంగా బావిస్తుందని అన్నారు. తమకు అనువైన భూములలో ఏ విత్తనం వేయాలో ఎంత(దిగుబడి)పంట వస్తుందని ఆలోచించుకొని ఆ విత్తనాల ఎంపిక చేసుకునే హక్కును నేడు మోడీ బీ జే పీ ప్రభుత్వం హరించి వేస్తుందని, విత్తనాలపై హక్కు కార్పోరేట్ కంపిణీలకు ఇచ్చేసిందని,ఇక కార్పోరేట్ కంపెనీ ఇచ్చిన సచ్చు,పుచ్చు విత్తనాలనే రైతులు వాడాలని, ఆ కంపెనీ ఇచ్చిన రేటుకే పంటను అమ్ముకోవాలని మార్కెట్ లో అమ్మబోతే అడవి కొనబోతే కొరివి లాగానే రైతు పరిస్థితి ఉంటుందని, ఇంత దుర్మార్గంగా రైతుల పట్ల మోడీ బీ జే పీ ప్రభుత్వం కఠినంగా వ్యవ హరించడం ఎంత అన్యాయమో ప్రజలు అర్థం చేసుకోవాలను అన్నారు. ఇప్పటివరకు ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడమే కాకుండా,గ్రామీణ



పేదలను, కష్టజీవులను ఉపాధి అనే కరువు పనికి దూరం చేయడానికి, ఉపాధి పై దెబ్బ కొట్టడానికి,రాబోయే కాలంలో ఈ చట్టాన్ని రద్దు చేయడానికి బీ జే పీ పూనుకోవడం లక్షలాది మంది ఉపాధి కూలీలను ఆకలికి గురిచేయడం,తిరిగి వలసలకు దగ్గర చేయడం,ఆత్మ హత్యలకు పురిగొల్పడమేనని స్పష్టం చేశారు. 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తేవడం కార్మిక ప్రయోజనాలకు తీవ్ర విఘాతాన్ని కలిగించడం అవుతుందని అన్నారు. పైన పేర్కొన్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయని ఈ సమ్మెలో కార్మిక,ఉద్యోగ వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి, బి ఎం.ఎస్ జిల్లా కన్వీనర్ చెట్టు పెల్లి కాశీరాం, బి సి పి జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య మరియు ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి శంకర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు బిరెడ్డి సత్తిరెడ్డి, పుట్ట సత్తయ్య, వేముల శంకర్, బూరుగు సత్తయ్య, ఏనుగు సత్తిరెడ్డి, చెరుకు సైదులు,పిట్టల అనిల్, అంబటి మహేష్,దైద్య ఆనంద్, చింతల ప్రభాకర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు




## శివనేని గూడెం గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**చిట్యాల, జనవరి 26, ప్రభాతవార్త** పార్టీ పరిధిలోని శివ నేను కూడా గ్రామ పరిధిలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ రుద్రవరం లింగస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, కన్నెబోయిన మహలింగం తదితరులున్నారు.

# కన్నుల పండుగగా కైలాసనాధుని కళ్యాణం

పార్వతి దేవితో లయకారుని పాణిగ్రహణం...

శివనామస్మరణతో మారుమోగిన చెరువుగట్టు

లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనాలు

జనసంద్రంగా మారిన మూడు గుండ్లు

అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిన సిబ్బంది





**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 26** ఇల కైలాసాన్ని తలపించిన చెరువుగట్టు పుణ్యక్షేత్రంలో ఆ కైలాస నాధుని కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కమనీయంగా కడు రమనీయంగా కన్నుల విందుగా నిర్వ హించారు. సోమవారం తెల్లవారుజాము ననల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టులో కొలువైన శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తుల కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. దేవాలయ వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా అత్యంత కీలకమైనటువంటి ఘట్టమైన శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణం భవ్య కళ్యాణం కన్నుల విందుగా నిర్వహించారు ముందుగా స్వామీ అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి గర్భాలయం నుండి కల్యాణ మండపం వరకు వేదమంత్రోచరణలు మంగళ వాయిద్యాలు నాదాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. శైవాగమ పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం యొక్క వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున వధూవరులుగా అలంకృతులైన స్వామీ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను శిరసుల ధరించి ఊరేగింపుగా కళ్యాణ మండపానికి విచ్చేసి స్వామి అమ్మవార్లకు సమర్పించారు. అంతకుముందు ఆలయ కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు, అర్చక బృందంతో కలిసి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాన్ని వీక్షించడానికి మధ్యరాత్రి నుంచే చుట్టుపక్కల గ్రామాలతో పాటు, రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని తిలకించి స్వామివారి దర్శనంతో పులకించిపోయారు. శైవాగమ సంప్రదాయ పద్ధతుల్లో పుణ్యాహ వచనం, గణపతి పూజ, నవగ్రహ ఆరాధనల అనంతరం స్వామి - అమ్మవార్ల కళ్యాణ ఘట్టం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు కళ్యాణ ఘట్టాలను వ్యాఖ్యానిస్తూ ప్రతి ఘట్టాన్ని భక్తులకు వివరిస్తూ ఆధ్యాత్మిక భావనలు వెలివిరిసేలా ఆద్యంతం ఉత్సవాన్ని నిర్వహించారు. పుష్పా లంకరణలు, ప్రత్యేక ఆభరణాలతో శోభాయ మానంగా దర్శనమిచ్చిన రామలింగేశ్వర స్వామి, శ్రీ పార్వతీ దేవి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కళ్యాణ తంతు సాగుతున్నంతసేపు భక్తుల హర్షధ్వానాలతో ఆలయం నిండి పోయింది. శివనామ స్మరణతో గట్టు ప్రాంతమంతా మార్మోగింది. కళ్యాణ తంతులో భాగంగా దీక్షా కంకణం, జీలకర్ర బెల్లం, మంగళసూత్ర ధారణ, తలంబ్రాలు,ముత్యాల తలంబ్రాలు వంటి ఘట్టాలు భక్తులను అలరించాయి. కల్యాణోత్సవం అనంతరం భక్తులు స్వామి అమ్మవార్లకు తలంబ్రాలు సమర్పించి తమ ముక్కులను తీర్చుకుని గర్భాలయంలో స్వామిని దర్శించి తిరుగు ప్రయాణం కట్టారు. అటు ఆదివారం తదుపరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా సెలవు రోజులు కలిసి రావడంతో చెరువుగట్టులో భక్తుల తాకిడి అధికంగా ఉంది. అంచనాలను మించి స్వామి అమ్మవార్లు దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో చెరువుగట్టు ప్రాంతమంతా జన సంద్రాన్ని తలపించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రసాద పంపిణీ, ఇతర మోలిక సదుపాయాలను నిర్వాహకులు సమర్థంగా ఏర్పాటు చేశారు. శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి నెలకొంటాయని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. మొత్తంగా కళ్యాణ మహోత్సవం భక్తి పరవశతతో, సంప్రదాయ వైభవంతో ఘనంగా ముగిసింది. స్వామి వారి కళ్యాణోత్సవంలో చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీలో జిల్లా ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, డి.ఎస్.పి శివరాంరెడ్డి, మండల తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, ఎంపీ





ఓ సుధాకర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, సీఐ నాగరాజు, స్థానిక ఎస్సై పందిరి విష్ణుమూర్తి, ఎల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొండూరి శంకర్, జిల్లా పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, ఈ రామాలయం మండలంలోని అనంతశవర్ణగిరి పట్టాభిరామాలయ వ్యవస్థాపకులు లింగారెడ్డి భాగ్యమ్మ,నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, ఖమ్మం పార్టీ వెంకటయ్య, గడుసు శశిధర్ రెడ్డి,మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలలో నేడు : చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు స్వామివారి శేష వాహనంపై ఊరేగింపు సేవా కార్యక్రమం, గవ్యాంత మార్జనలు,సూర్య నమస్కారాలు, దీక్ష హోమములు, రుద్రహోమము,బలిహరణ, సదస్యం వేద స్వస్తి,సరస్వతీ పూజ,మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, మహా నివేదన,నీరాజన మంత్రపుష్పము, ఆంజనేయ స్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, శ్రీ సూక్తం హోమములు, బలిహరణ,నిరాజనం మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగములు నిర్వహింపబడును. మంగళవారం రాత్రి తెల్లవారితే బుధవారం 4:00 లకు సర్వపాప వినాశని శ్రీ స్వామి వారి అగ్నిగుండాలు, పర్వత వాహన సేవ నిర్వహింపబడుతాయి.

# ఘనంగా భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి జనవరి 26



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలకు ఇచ్చిన తన సందేశంలో వివిధ శాఖల ద్వారా జిల్లా అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులను సన్మానించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. వారి శాఖలకు సంబంధించి అభివృద్ధిని తెలిపే విధంగా మున్సిపాలిటీ, జిల్లా వైద్య ఆరోగ్య, ఉద్యాన ,వ్యవసాయ, డిఆర్డిఏ, పోలీస్, గృహ నిర్మాణ, సంక్షేమ ,రోడ్ ట్రాన్స్పోర్ట్, ఐసిడిఎస్, అగ్నిమాపక శాఖలు రూపొందించిన శకటాలు ప్రదర్శన ఇచ్చాయి. అంతేకాక ఆయా శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ లు ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,ఎమ్మెల్సీ



శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,వివిధ శాఖల అధికారులు ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నల్గొండ. ప్రభాతవార్త. జనవరి 26

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ ఆత్మను పరిరక్షిస్తూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీసు సిబ్బందికి, జిల్లా ప్రజలందరికీ



77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రమేష్ నల్గొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి,ఎస్బి సిఐ రాము, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే వ్యతిరేకించాలి

ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి జనవరి 26ప్రభాత వార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఖండిచాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ముఖ్య అధితి గా హాజరై మాట్లాడుతూ.... పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని తీవ్రంగా విమర్శించారు. పథకం పేరును మార్చే ప్రయత్నాలు చేయడం ద్వారా మహాత్మా గాంధీ ఆశయాలను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానపరుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిధులలో కోతలు విధించడం, పని దినాలను తగ్గించడం, కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వంటి చర్యల ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతూ, పేద ప్రజల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని ఆయన తెలిపారు.గ్రామ స్వరాజ్యం ద్వారానే భారత దేశానికి నిజమైన అభివృద్ధి సాధ్యమని మహాత్మా గాంధీ ప్రవచించారని, అలాంటి మహనీయుడి పేరుతో నడుస్తున్న పథకాన్ని బలహీనపరచడం దేశానికి చేసిన ద్రోహమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల హక్కులను కాపాడే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అనంతరం కురంపల్లి గ్రామంలో 68వ హజరత్ మహబూబ్ సుబాని ఉర్సు ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ ఆహ్వానం మేరకు హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు....ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,ఉప సర్పంచ్ రెహానా సిద్దిక్, ముచ్చర్ల యాదగిరి,నల్ల రఘుమ రెడ్డి, [illegible] లింగంపల్లి వేంకటయ్య, ఎరుకల వెంకటయ్య,వార్డు మెంబర్స్, ఎంపీడీఓ సుజాత, ఎంపీవో, కార్యదర్శి మురళి,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, మహిళలు,తదితరులు. పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ పథకం ప్రశంసా పత్రం అందుకున్న రూరల్ ఎస్సై దొంగరి సైదా బాబు

నల్గొండ రూరల్ జనవరి 26, ప్రభాతవార్త:

నల్గొండ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రూరల్ ఎస్సై దొంగరి సైదా బాబు కు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా పోలీసులకు అందించే ఉత్తమ సేవ పథకం, ప్రశంసా పత్రం అందుకున్నారు. వారు మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సేవ పథకం, ప్రశంసా పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లా డిఎస్పి, సీఐ, సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు.

# నల్లగొండ వార్త

## భూ సంరక్షణ పై అవగాహన ర్యాలీ

కనగల్ జనవరి 26, ప్రభాతవార్త:




పగిడిమర్రి గ్రామంలో సోమవారం "సేవ్ సాయిల్" పై అవగాహన ర్యాలీ, సర్వే నిర్వహ ణపగిడిమర్రి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్–జు। ఆధ్వర్యంలో సేవ్ సాయిల్ కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీతో పాటు సర్వే కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విళీళీ వాలంటీర్లు గ్రామ వీధుల గుండా "సేవ్ సాయిల్ సేవ్ ద ఎన్విరాన్మెంట్", "ఆరోగ్యవంతమైన నేలలోనే ఆరోగ్యవంతమైన మొక్క మొలుస్తుంది", "నేల సంరక్షణ మన అందరి బాధ్యత" అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి నేల సంరక్షణ, రసాయన ఎరువుల వినియోగం, పర్యావరణ పరిరక్షణపై సర్వే నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగవల్లి నాగమణి సైదులు గారు, మాజీ సర్పంచ్లు జగల్ రెడ్డి, నర్సిరెడ్డి, పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్–జు। ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి కంబా లపల్లి శివరాణి గారు నేల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్6 ప్రోగ్రాం ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, గోలి జగాల్ రెడ్డి ,గోలి నర్సిరెడ్డి ఇటుకల లవేందర్, ఈగల వెంకటరెడ్డి, సింగం సత్తయ్య, గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)26 జనవరి ప్రభాతవార్త:



దేవరకొండ నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి. జాతీయ గీతాన్ని ఆలపించారు, రాజ్యంగా నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ యం లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ఆత్మకూరు ఎం జనవరి 26 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ యం మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు తహసీల్దార్ కార్యాలయంలో లావణ్య, ఎంపీడీవో కార్యాలయంలో రాముల నాయక్, సింగిల్ విండో కార్యాలయంలో కిరణ్. పి హెచ్ సి ఆసుపత్రిలో వైద్యాధికారి అమరావతి, పంచాయతీలో బీసు ధనలక్ష్మి ్ర చందర్ గౌడ్, గౌడ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు పంజాల నరసయ్య గౌడ్, శివాజీ యూత్ అధ్యక్షుడు మజ్జిగ నరేష్, నేతాజీ యువజన మండల అధ్యక్షుడు మురళి కృష్ణ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ



మహాదేవ రెడ్డి జెండాలు ఎగరవేశారు అనంతరం ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జ్ సవిత, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు, పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య కార్యాలయంలో ఏ.టి.ఎం జానీ మియా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రహమత్ ఖానాం, స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ గరిక సత్యనారాయణ తో పాటు వివిధ గ్రామాలలో గ్రామ



పంచాయితీ కార్యాలయాలలో ఆయా సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

## దుబ్బాక గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో భారీ తిరంగ ర్యాలీ

**రామన్నపేట జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుబ్బాక గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ పతాకంతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మూడు రంగుల జెండాతో దుబ్బాక గ్రామం పండగ వాతావరణం సంతరించుకుంది. 100 మీటర్ల పొడవు గల జాతీయ పతాకాన్ని విద్యార్థులు, యువకులు, గ్రామ ప్రజలు పట్టుకొని ప్రధాన రోడ్డు వెంట ప్రదర్శనగా వెళ్లి వార్డుల వెంట జాతీయ పతాకాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచు బొట్టుపల్లి వెంకటేశం మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశభక్తిని యువత విద్యార్థులు పెంపొందించుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్



యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ, ఉప సర్పంచ్ గుండాల రమేష్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## అమ్మానాన్నలు ఎంత ముఖ్యమో దేశ సేవ కూడా అంతే ముఖ్యం

: మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ..






**బొమ్మలరామారం జనవరి 26 ప్రభాతవార్త:**

అమ్మానాన్నలు ఎంత ముఖ్యమో దేశసేవ కూడా అంతే ముఖ్యమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు సోమవారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకల భాగంగా మండలంలోని రంగాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న హైదరాబాద్ డిఫెన్స్ కాలేజీ చైర్మన్ కొర్రె రాజ్ కుమార్ డైరెక్టర్ కొర్రె నవ్య నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై అనంతరం మాట్లాడుతూ కన్నతల్లిదండ్రులు ఎంత ముఖ్యమో దేశసేవ కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. దేశ సేవలో భాగంగా హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చురుకైన విద్యార్థులను దేశసేవ కోసం తయారు చేయడం గొప్ప విషయమని విద్యార్థులు మత్తు పానీయాలకు బానిసవ్వకుండా దేశ సేవ కోసం పుట్టిన గడ్డ పుట్టిన ఊరు పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా విద్యార్థులను కాలేజీ యాజమాన్యం తయారు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ జీవితం పట్ల సత్ప్రవర్తనతో ఉండాలని అలా ఉంటేనే విద్యార్థి దశలో మెలికలు నేర్చుకోవచ్చని జీవితంలో ఉన్నత స్థితికి ఎదుగుతారని ఆయన అన్నారు కాలేజీ విద్యార్థులను చూస్తుంటే నాకు రేపటి దేశ భవిష్యత్తు కనిపిస్తుందని కొనియాడారు.. బీసీ వెల్ఫేర్ మాజీ చైర్మన్ వక్లాభం మాట్లాడుతూ దేశ సేవలో యువకులు ముందుండాలని దేశానికి రక్షణ కల్పించడంలో మంచి విద్యార్థులు అందించడంలో హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ ఎంతగానో ఉపయోగపడుతుందని దీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు అనంతరం దేశ సేవలో సైనికులు దేశసేవ కోసం ఇలాగైతే ఉద్యమం చేస్తారో అలా పిల్లలు చేయడం ఆకట్టుకుంది.... ఈ కార్యక్రమంలో కెప్టెన్ అజయ్. రెగ్యులేటర్ ప్రశాంత్ హిలి గిరి. కాలానల్ శశిధర్ దాస్. మెంటల్ శశిధర్ రావు. చీఫ్ మెంటల్ ఆర్కే రావు. కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

**భువనగిరి రూరల్ జనవరి 26 ప్రభాతవార్త**

:గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు గౌరవించాలని, పాటించాలని, ప్రతీ పౌరుడు రాజ్యాంగ బద్దుడై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి వి గౌడ్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామ్ సుందర్, ద్వితీయ మెజిస్ట్రేట్ జ్యోతి రావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి వి గౌడ్, కార్యదర్శి డా. బోల్లేపల్లి కుమార్, సీనియర్ న్యాయవాదులు, ప్రభుత్వ న్యాయవాదులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వలిగొండ జనవరి 26 ప్రభాతవార్త**



: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై యుగంధర్ గౌడ్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి మువ్వన్నెల జెండా ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా గత వారం రోజుల నుండి ఎంఈఓ భాస్కర్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలను నిర్వహించి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం సహాయ సహకారాలు అందించి విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన ఫలితాలను సాధించి తీరుతామని అన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ పతాకావిష్కన

**అడ్డగూడూరు, జనవరి 26 ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపీడీఓ కార్యాలయం ఎంపీడీవో శంకరయ్య, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ ఈశ్వర్, అడ్డగూడూరు గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ పూజారి వనజ సైదులు, బీఆర్ఎస్ పార్టీ ఎదుట మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద నూతనంగా ఎన్నికైన సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**బీబీనగర్, జనవరి 26 ప్రభాతవార్త:**



మండలంలోని జనపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులను సర్పంచ్ నక్కిర్త హేమలత గణేష్ ముదిరాజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొరిగాడి చంద్రమోళి గౌడ్, వార్డు సభ్యులు బెజ్జంకి అమరేందర్ రెడ్డి, తమ గొండి గణేష్, దొడ్డి రజిత రమేష్, ఉగ్గి నరసింహ్మా, రాధిక రమేష్, ఎం. కుమార్, సల్ల అనురాధ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

.. వాడ వాడలా మువ్వన్నెల రెప రెపలు

**మిర్యాలగూడ, జనవరి 26 ప్రభాతవార్త**

77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. అన్ని విభాగాల ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు సంస్థ తో పాటు విద్యా సంస్థలన్నింటిలో జాతీయ జెండాలు ఆవిష్కరణ చేసి దేశ భక్తిని చాటుకున్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జాతీయ జెండా ఆవిష్కరించగా ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు అతిధులుగా హాజరయ్యారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అంద జేసి రిటైడ్ ఆర్మీ అధికారులను సన్మానించారు. జెండా వందనం అనంతరం సబ్ కలెక్టర్ ప్రభుత్వ పథకాల అమలు ప్రగతి నివేదికను పౌరులకు వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు జెండా ఆవిష్కరణ చేశారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా సన్న బియ్యం,



ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మున్సిపల్ కార్మికులకు తోపుడు బండ్లు: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాని కమిషనర్ శ్రీనివాస్ ఆవిష్కరణ చేశారు. వేడుకలకు ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ హాజరవగా, వ్యర్థల సేకరణ కు కొత్తగా కొనుగోలు చేసిన 100 తోపుడు బండ్లను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం కాలువ పల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు జక్కల రమణమ్మ ఎల్లయ్య యాదవ్ బహుమతులు అందజేశారు.

## దాతల సేవలు అభినందనీయం సర్పంచ్ వెంకటరెడ్డి

**మిర్యాలగూడ, జనవరి 26. ప్రభాతవార్త:.**

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితితోపాటు అందులో విద్యనుపేశించే విద్యార్థుల సౌకర్యార్థం దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని తుంగపాడు సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తుంగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామ పరిధిలోని వంశీ సాయి మహావిష్ణువు రైస్ మిల్లుల యాజమాన్యం పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన మంచినీళ్లు అందించాలని లక్ష్యంతో అందించిన నీటి శుద్ధి ప్లాంట్ (ఆర్ ఓ)ను మిల్లు యాజమాన్యం బురుగు ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ



విద్యను అందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులు ప్రోత్సహించే పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచు గట్ల లింగయ్య యాదవ్, పీఈటి షాహిద్, ఉప సర్పంచ్ పాలకమండలి సభ్యులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, నాయకులు మచ్చ వెంకన్న తదితరులున్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

**మిర్యాలగూడ, జనవరి 26. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ గత ఎన్నికల్లో నన్ను ఆదరించి అభిమానించి స్వచ్ఛందంగా ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, ప్రజల కోసం ఎంతకైనా సిద్ధమని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నా పదవీకాలం పూర్తి వరకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని లేకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చేస్తే అది మీ నిర్ణయానికి వదిలేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి సహకారంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి కడుపు నింపే లక్ష్యంతో అన్నపూర్ణ అభయ హస్తం పేరుతో ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా నేను చేసిన సేవా కార్యక్రమాలను ఆదరించిన మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రిజర్వేషన్లను భాగంగా రొటేషన్ పద్ధతి తీసుకొని మెజార్టీగా ఉన్న జనరల్ కేటగిరి వాళ్లు ఉన్నచోట కొంత అన్యాయం జరిగిన మాట వాస్తవాన్ని అది రాష్ట్రవ్యాప్తంగా రోటేషన్ ప్రక్రియలు జరిగిందని జరిగిన అన్యాయాన్ని భర్తీ చేసేందుకు నియమిత పదవుల్లో వారికి న్యాయం చేస్తానన్నారు. నేను అందర్నీ సమానంగా చూసుకునే బాధ్యత తో వ్యవహరిస్తానని సహృదయంతో అందరూనన్ను అర్థం చేసుకోవాలన్నారు. నా దృష్టికి వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. గత పాలనలో ప్రభుత్వం ఆర్థిక సంక్షోభానికి కారణమైనప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గాడిలో పెట్టే దశలో పనిచేస్తుందన్నారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల మంజూరైన ఫైవంతెనల పనులు ప్రారంభం కాలేదని, వాటిని పూర్తిచేసే ఎన్నికల్లోకి వస్తామన్నారు. నాపై వచ్చిన విమర్శలను సదుద్దేశంతో తీసుకొని ఎవరి మీద ఎలాంటి కక్ష సాధింపు లేకుండా అందరి సహకారంతో అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. కాగితాలకే పరిమితమైన అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని,పట్టణ సుందరీకరణ ధ్యేయంగా 400 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రించేందుకు 70 కోట్ల వ్యయంతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో మరో వంద పడకల నూతన భవన నిర్మాణం పూర్తి కావచ్చిందని త్వరలో ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామన్నారు. నూతనంగా ఐదు డయాలసిస్ మిషన్లు అందుబాటులోకి వచ్చాయని అధునాతన వైద్య పరికరాలతో ప్రాంతీయ ఆసుపత్రిని మెరుగుపరడంతో బయట రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింద న్నారు. పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అందులో ఆటో డ్రైవర్లకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. కోతుల కుక్కల బెడద నివారించేందుకు 70 లక్షలతో ఏ బీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, మున్సిపల్ డి ఈ వెంకన్న పాల్గొన్నారు.

## మాధవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు అన్న ప్రసాద వితరణ

**మిర్యాలగూడ, జనవరి 26 ప్రభాతవార్త:.**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాధవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ నవీన్ క్రీడాకారులందరికి అన్న ప్రసాద వితరణ చేపట్టాలని కోరగా సోమవారం ఈ మేరకు మాధవ సేవ ట్రస్ట్ తరఫున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాధవ సేవ ట్రస్ట్ పౌండర్స్ జివిడి ప్రసాద్,చీదెళ్ల వెంకటేశ్వర్లు(ఆయిల్ శీను), డాక్టర్ బండారు



కుశలయ్య,గోళ్ళ వేణు ,గుడుగుంట్ల శివ గణేష్,కర్నాటి శరత్ బాబు, కనిగిరి సాంబమూర్తి,కండే కృష్ణమూర్తి,ఎక్కామణిదీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న తహసీల్దార్

**మాడుగులపల్లి, జనవరి 26ప్రభాతవార్త**



జనవరి 26, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, సోమవారం మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్న తహసీల్దార్ సరోజ పావని. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెవిన్యూ విభాగం లో, రైతులకు, ఇటు ప్రజలకు, ప్రభుత్వానికి విధుల పట్ల జవాబుదారిగా,ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందున,సేవలకు ప్రతిఫలంగా దక్కిన గౌరవమే, ఈ పురస్కారమని మాట్లాడారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంష పత్రం అందుకున్న ఆర్ఐ.



**మాడుగులపల్లి, జనవరి 26ప్రభాత వార్త**

జనవరి 26 న, 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.ఈ పురస్కారం అందుకోవడంతో,మరింత బాధ్యత పెంచినట్లయిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ఐ భణావత్ సత్యనారాయణ ను, తోటి ఉద్యోగులు,డి టీ సైదయ్య, తహసీల్దార్ సరోజ పావని, మండల జిపిఓ లు అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మోతె జనవరి 27 ప్రభాత వార్త**

..మోతె మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదట జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా ఎగురవేసిన వారిలో తహసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, వైద్యాధికారి భవాని, పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ గోపాలరావు, ఎస్సై అజయ్ కుమార్, కీసర సంతోష్ రెడ్డి, శీలం సైదులు యాదవ్,వివిధ శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# హుజూర్‌నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 26, ప్రభాత వార్త:**
నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్టణంలో పలు ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల తో పాటు పలు ప్రైవేట్ ప్రభుత్వ విద్యసంస్థల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరిం చి, స్వాతంత్రం కోసం రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన జాతీయ నాయకుల కు ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికా రులు నాయకులు మాట్లాడు తూ దేశ స్వాతంత్రం లో భాగం గా రాజ్యాంగ నిర్మాణం కోసం కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ గొప్పతనాన్ని కొనియాడా రు. ప్రపంచంలోకెల్లా పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించి స్వేచ్ఛ స్వాతంత్ర ఫలాలను పొందేలా కృషి చేశారని అంబేద్కర్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో అందరూ భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భం గా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీ వో వి శ్రీనివాసులు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి. శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి మారుతీ ప్రసాద్ పోలీస్ స్టేషన్లో సిఐ జి. చరమందరాజు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బండ కవిత, ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో ప్రిన్సిపాల్ ఎస్ రామారా వు, ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ప్రిన్సిపల్ గుంటు పల్లి శ్రీని వాస్ విద్యుత్ డిఈ కార్యాల యంలో డి ఈ వెంకట కృష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయంత్ రెడ్డి, ప్రభు త్వ ఏరియా ఆసుపత్రిలో సూప రిండెంట్ ప్రవీణ్ కుమార్, సబ్ జైల్లో సబ్ జైలర్ మంగతా నా



యక్, రైస్ మిల్లర్స్ కార్యాల యం లో అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు, సిపిఐ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ అమర్, బిజెపి పట్టణ పార్టీ కార్యాలయం లో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్ లు జాతీయ జెండా ను ఎగుర వేసి గణతంత్ర దినోత్సవ వేడు కలు నిర్వహించారు. అనంతరం ఆయా చోట్ల స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్స వ శుభాకాంక్షలు తెలిపి సంబ రాలు ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికా రులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## పెన్షనర్ల సమస్యలపై నిరంతర పోరాటం

**నేరేడుచర్ల జనవరి 26 ప్రభాతవార్త**



పెన్షనర్ల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు సిహెచ్ పూర్ణచంద్రారెడ్డి హెచ్చరించారు, సోమవారం పెన్షనర్ల భవనంలో నిర్వహించినగణతంత్ర దినోత్సవం, పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకల లో ఆయన మాట్లాడుతూ హెల్త్ కార్డులు లేని పెన్షనర్లకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు, అనంతరం ఈనెల జన్మించిన ఎన్ పాపిరెడ్డి ,పి జగన్నాథం , ఎం లింగమ్మ టీ బక్కమ్మ , డి పాపమ్మ లను పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో పి సత్యనారాయణ బి బుద్ధారెడ్డి బి సుందరయ్య వీ లక్ష్మారెడ్డి వై లక్ష్మీకాంతమ్మ పి తెరిసా ఎం వెంకటేశ్వర్లు జి వీరారెడ్డి ఆర్ మంగ్య పి శ్రీరామ్ రెడ్డి జయసుందర్రావు ఎన్ కృష్ణారావు తదితరులు పాల్గొనినారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

## రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా



**నేరేడుచర్ల జనవరి 26 ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం నేరేడుచర్ల పట్టణము మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట తాహసిల్దార్ సురగి సైదులు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి సన్నీ, వ్యవసాయ కార్యాలయం ఎదుట మండల వ్యవసాయ అధికారి జావేద్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రవీందర్, ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట కె సృజన, శ్రీవాణి, అంజలి, ప్రగతి, పినాకిల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల్లో కొణతం సీతారాం రెడ్డి, అలక సైదిరెడ్డి, కొప్పుల భాస్కర్ రెడ్డి, హుస్సేన్, బట్టు మధు వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా రామ్మూర్తి, బిజెపి కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి,నూకల సందీప్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు,బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి, కొణతం నాగిరెడ్డి, జిల్లా నాయకులు బాలా వెంకటేశ్వర్లు, జనసేన జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వం రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బచ్చలకూరి ప్రకాష్, జయ బాబు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ వల్లంశెట్ల రమేష్ బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు నూకల సుగుణమ్మ, రణపంగ నాగయ్య, సయ్యద్ భాష,మత్స్య సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యవసాయ అధికారిగా జావేద్

**నేరేడుచర్ల జనవరి 26 ప్రభాతవార్త**



ఉత్తమ వ్యవసాయ అధికారిగా నేరడిచర్ల మండలం వ్యవసాయ అధికారి జావేద్ ఎంపిక కాగా సోమవారం జిల్లా కేంద్రమైన సూర్యా పేటలో జరిగిన గణతంత్ర వేడుకల లో జిల్లా కలెక్టర్ తేజస్ మందన్ లాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు, ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎంపికై అవార్డునందుకున్న జావేద్ ను నేరేడుచర్ల మండలం అధికారులు, వివిధ కార్యాలయాల సిబ్బంది అభినందనలు తెలిపారు

## గ్రామాల అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయములో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల సంధర్భముగా జాతీయపతాకాన్ని యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్ఆలీ ఆవిష్కరించారు. ఈ సందర్భముగా యం.పి.డి.ఓ. మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని కోరారు. తహశీల్దార్ కార్యాలయములో తహశీల్దార్ నూకల రాజేందర్రెడ్డి, మండల వ్యవసాయ కార్యాలయములో జాకోత్ పద్మ, మహిళా సమాఖ్యలో బొల్లంపంగు సుధాకర్, పోలీస్ స్టేషన్ లో యస్.ఐ. పరమేశ్, మండల విద్యాకార్యాలయములో యం.ఇ.ఓ. కాకుమాను వెంకటరెడ్డి, విద్యుత్ సబ్స్టేషన్లో రచ్చా వెంకటేశ్వరరెడ్డి, ప్రాధమిక ఆరోగ్య కేంద్రములో డాక్టర్ సీతామహాలక్ష్మి జాతీయపతాకాలను ఆవిష్కరించారు. అన్ని గ్రామ పంచాయితీలలో జెండా పండుగను ఉత్సాహభరితంగా నిర్వహించారు. పురవీధులలో విద్యార్థులు: కన్నులపండువగా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్లు బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, బేతా రామిరెడ్డి, సోమిరెడ్డి వీరారెడ్డి, కుక్కల కనకయ్య, బాణోతు సైదా, భూక్యా అరుణ, బాణోతు మంజుల, గాయం త్రివేణి, భూక్యా శ్రీనివాసనాయక్, భూక్యా నాగమణి, తోడిటి గోపిక్రిష్ణ, లకావత్ సైదమ్మ, కొత్తపల్లి నాగుల్మీరా, జువ్వెనబోయిన గురవయ్యాయాదవ్, కేతేబోయిన భవాని, భూక్యా స్వామి, కార్యదర్శులు, మహ్మద్ అబుల్ ఫరీద్, ఆకాశపు పవన్ కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేంధర్, నాగేంద్రబాబు, రశీద్, రామక్రిష్ణ, సునీత, వెంకటేశ్వర్లు, శ్యామ్కుమార్, దీప్తి, రాజశేఖరరెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, భారీసంఖ్యలో విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం కార్యక్రమానికి డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడు

**నేరేడుచర్ల, జనవరి 26, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా హాజరు కావలసి ఉండగా ఒక ఉపాధ్యాయుడు ఏకంగా కార్యక్రమానికి డుమ్మా కొట్టిన సంఘటన నేరేడుచర్ల మండలంలో సోమవారం చోటుచేసుకుంది. నేరేడుచర్ల మండలంలోని మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిప్యూటేషన్ తో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కాలేదు. సదరు ఉపాధ్యాయుడు వాస్తవానికి నేరేడుచర్ల మండలం లోని బక్కయ్య గూడెం గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కొంతకాలం క్రితం బక్కయ్య గూడెం పాఠశాలలో విద్యార్థులు లేని కారణంగా మూతపడింది. దీంతో సదరు ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పేరుతో మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా హాజరు కావాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధన తుంగలో తొక్కి నిర్లక్ష్యంగా కార్యక్రమానికి గైరాజరయ్యారు. మేడారం పాఠశాల హెడ్మాస్టర్ కు తాను బక్కయ్య గూడెం పాఠశాలలో హాజరు అవుతానని చెప్పి అక్కడ కూడా పాల్గొనలేదని తెలిసింది. రెండు పాఠశాలలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరు కాకుండా హాజరు అయినట్లు తన పై అధికారులు నమ్మించే ప్రయత్నం చేయడంతో విషయం బయటపడింది. ఈ విషయంపై నేరేడుచర్ల మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి ని వివరణ కోరగా మేడారం పాఠశాలలో పనిచేస్తున్న బాల్తు రాజశేఖర్ మేడారంలో, బక్కయ్య గూడెంలో రెండు చోట్ల కూడా గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరు కాలేదని ఈ విషయం విచారణలో తేలిందని ఆయన తెలిపారు. సంబంధిత విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

## గరిడేపల్లిలో రక్తదాన శిబిరం



**గరిడేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్క రించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వ హించారు. హైదరాబాదు లోనితల సేమియా సికిల్ సెల్ సొసైటీ సహకారంతో గరిడేపల్లి గ్రామ పెద్దలు, యువకులు ప్రతి సంవత్సరం జనవరి 26న తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్టు యూత్ సభ్యులు తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం చాలా విలువైందని, రక్తదానం ఒక మనిషి ప్రాణాన్ని కాపాడు తుందని ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ఎప్పుడు ముందుండాలని వారు కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ట సైదులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెండెం ధనయ్య గౌడ్, పర్ రెడ్డిగూడెం గ్రామ సర్పంచి కేతేపల్లి నరసయ్య, గరిడేపల్లి యూత్ సభ్యులు నకరికంటి సతీష్, చామకూరి హరీష్, కొత్తపల్లి రవి, ఆలంపల్లి శేఖర్, నకిరేకంటి రవి, మాచర్ల రవి, మచ్చ వేణు, 80 మంది రక్త దాతలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**తుర్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జలజ కుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోమోల వెంకటేష్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తక్కియోద్దీన్ , వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీ ఉమా, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ మంజూషా రాణి ,పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం రాధిక, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణ ,ఎస్టి హాస్టల్లో వార్డెన్ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో కరస్పాండెన్స్ దశరథ గౌడ్, పడాల మెమోరియల్ హైస్కూల్లో కరస్పాండెన్స్ పడాల శ్రీనివాస్,అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**ఆలేరు, జనవరి 26, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణ కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గౌడ సంఘం భవనం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన జాతీయ పథకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు జరిగిన మేదోమథనం ఫలితంగా భారత రాజ్యాంగం రూపొందిందని అన్నారు. ప్రతి పౌరుడికి హక్కులతో పాటు విధులను గుర్తించిన పవిత్ర గంధం అమల్లోకి వచ్చిన ఈ శుభ సందర్భంగా దేశ ప్రజలందరికీ రాష్ట్ర ప్రజలందరికీ 77వ గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .భారత రాజ్యాంగం దేశ సమగ్రతకు ప్రజాస్వామ్యక పునాది అని రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతను కూడా సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు .తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తోందని అన్నారు .ఆలేరు నియోజకవర్గంలో వైద్యం విద్య సాగునీరు రహదారులు త్రాగునీరు వంటి కీలక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. దేశ స్వతంత్రానికి రాజ్యాంగ నిర్మాణానికి తమ ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవడమే గణతంత్ర దినోత్సవం అసలైన ఆత్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, చింతకింది మురళి, అంగిడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆలేరు, జనవరి 26, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటలో ఉన్న శ్రీ సారాబుద్ల రాంరెడ్డి ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, భగత్ సింగ్, మహాత్మా గాంధీ, ఛత్రపతి శివాజీ, ఝాన్సీ రుద్రమదేవి తదితర మహనీయుల వేషధారణతో అలరించారు. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.





అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి,మాజి కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగిడి ఆంజనేయులు, రాయపురం శ్రీనివాస్,దొంతుల ఎల్లేష్, సరేష్, కుళ్ళ సిద్దులు, జహంగీర్, వట్టిపల్లి లక్ష్మణ్, ఉతా పవన్,వినయ్, సిద్దార్థ, తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడు జాతరలు..

## నేటి నుంచి సమ్మక్క సారలమ్మ జాతర

**రాజాపేట, జనవరి 26**

శివసత్తుల పూనకాల భక్తుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ జాతరకు మండలంలో మూడు చోట్ల గద్దెల ప్రాంగణాలు అంగరంగ వైభవంగా ముస్తాబు అయ్యాయి. రాజపేట మండలం కుర్రారం, బూరుగుపల్లి గ్రామాల సరిహద్దునగల చిన్న మేడారంలో 1994 లో ప్రతిష్టించి 17వ సారి, చల్లూరు గ్రామంలోని యాదాద్రి మేడారం రెండవ సారి, లక్ష్మక్కపల్లి గ్రామంలోనూ రెండవ సారి జాతర నిర్వహిస్తుండగా అమ్మవార్ల గద్దెలను ముస్తాబు చేశారు. భక్తుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ దేవతలు మూడుచోట్ల కొలువుదీరి భక్తులకు కోరిన కోరికలు నెరవేర్చుతూ కొంగు బంగారంగా మారాయి. రెండేళ్లకు ఒకసారి జరుపుకునే పండుగ నేటి మంగళవారం ఎల్లమ్మ తల్లి బోనాలతో జాతర ప్రారంభం కానుండగా 28న బుధవారం సారలమ్మ, 29న గురువారం సమ్మక్క గద్దెల పైకి చేరనున్నారు. 30న శుక్రవారం భక్తులు మొక్కులు తీర్చుకోనున్నారు. 31 శనివారం దేవతలు వనప్రవేశంతో జాతర ముగియనున్నది. యాదాద్రి జిల్లా నుంచి కాకుండా హైదరాబాద్, సిద్దిపేట, వరంగల్, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో నుంచి భక్తులు భారీ సంఖ్యలో రానున్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్య, సదుపాయాలు మూత్రశాలలు, బెల్లం, బొమ్మలు, నాటు కోళ్ల, ఇతర దుకాణాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మొదట మండమెలుగుటతో సమ్మక్క సారలమ్మ లకు 9నమొదటి పూజ ప్రారంభమైనది. అప్పటి నుంచే భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. పుట్టమన్ను, పాలు, పసుపు, కుంకుమలతో సమ్మక్క సారలమ్మ గద్దలను అలికి ముగ్గులు పెట్టి అమ్మవార్లను అలంకరించారు. గ్రామస్తులు కోయ, పూజారి ఊరేగింపుగా గద్దె వద్దకు చేరుకొని సాంప్రదాయ పూజలు నిర్వహించి ప్రతిరోజు అలంకరణలతో అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇవ్వమన్నారు. ప్రశాంత ఆహ్లాద వాతావరణంలో ...ఆహ్లాదకర ప్రశాంత వాతావరణంలో నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించే జాతరలో పిల్లలు పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్ జాతర జరిగే ప్రదేశాన్ని పరిశీలించి ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అన్ని విభాగాల అధికారులు కూడా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పెద్ద మేడారం జాతరలో జరిగే మాదిరిగానే ఇక్కడ జరగనుండడంతో అక్కడికి వెళ్లలేని భక్తులందరూ ఇక్కడ పాల్గొని అమ్మవార్లకు మొక్కులు తీర్చుకుంటారని భక్తుల విశ్వాసం. దుకాణ సముదాయాలు రంగులరాట్నం అన్ని రకాల షాపులు విద్యుత్ దీపాలతో అలంకరించడం కనులకు ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించాయి. మొక్కుకున్న భక్తులు నిలువెత్తు బంగారం అమ్మవార్లకు సమర్పించి భక్తులు రాత్రి వేళల్లో బస చేసి చెట్ల కిందనే భోజనాలు చేసి కొత్త ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తుర్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 42 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో సింగం సత్తయ్య, ఆకుల శ్రీనివాస్, పలుగుల శ్రీనివాస్ ,పలుగుల గోపాల్, వీర అశోక్ ,పలుగుల నాగేష్ ,దాసు నాయక్, పూసల మల్లేశం, నారా లక్ష్మీనరసయ్య, గడీల రామచంద్రం, వీర రామచంద్రం, గని ముక్కుల వెంకట చారి, కమ్మరి రాములు, జిల్లా గణేష్ ,ఎం గోవర్ధన్, అర్చన పల్లి సుజాత ,రమాదేవి, మన్నెమ్మ, నాగమణి, నాగరాణి పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడడం దాత అభినందనీయం



**తుర్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాత దోహదపడటం అభినందనీయమని ములకలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు దాత వాసాలమర్రి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త మెరుగు సురేష్ సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బద్దూ తండా, ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుర్కపల్లి, వాసాలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,కొండాపురం యుపిఎస్ పాఠశాల ,మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు 26 జనవరి, ఆగస్టు 15 కావాల్సిన బహుమతులను అందజేయడం జరుగుతుందని, అందుకు ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఆట పోటీల్లో పాల్గొని విజేతలుగా ఉంది, రాబోవు కాలంలో మంచి క్రీడల్లో నైపుణ్యం సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించి మెరుగు సురేష్ ఇచ్చిన ప్రైజులను ఆయన ఇచ్చిన తోడ్పాటు సద్వినియోగం చేసుకొని మంచి పేరు తీసుకురావాలని కోరారు. అప్పుడే ఆయన చేసిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు గులి, ఉపసర్పంచ్ గుండెబోయిన హేమలత, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, నాయకులు బాలు యాదవ్, బాలకృష్ణ, బిక్షపతి, ఏఎంసి చైర్మన్ గుండెబోయిన సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీశైలం, ఎస్ సుమలత తల్లిదండ్రులు,, విద్యార్థులు పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేమ పథకాలుఅందే విధంగా అధికారులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, జనవరి 26, ప్రభాతవార్త:**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన 77 వ గణతంత్ర దినోత్సవం లో ఆయన పాల్గొన్నారు.ముందుగా స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్రీయ గీతాలాపన చేశారు.అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నేటితో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిందని, ఉద్యోగులు రాజ్యాంగ నిబంధనలు ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. సమాజంలో వెనుకబడిన ఎస్టీ, ఎస్సీ, బీసీ ల కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. అందరు ఐక్యంగా ఉంటూ అన్ని రంగలాల్లో



భారతదేశాన్ని బలోపేతం చేసేదిశగా ముందుకు వెళ్లాలని కోరారు.ఒక్కొక్క ఫైలు క్షేత్రస్థాయిలో ఒక్కరి జీవితం పై ఆధారపడి ఉంటుంది కాబట్టి వేగవంతంగా క్షేత్రస్థాయిలో ఫైల్స్ ను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామరావు,జిల్లాఅధికారులు,పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేలు

**.తిరుమలగిరి జనవరి 26 ప్రభాతవార్త.**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల ఫలితమే నేడు ఈ పంద్రాగస్టు అని ఆయన తెలిపారు 1947లో స్వతంత్రం వచ్చిందని కానీ మనకు 1948లో మాత్రమే స్వతంత్రం వచ్చిందని తెలిపారు గాంధీజీ పండిత్ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మహనీయుల త్యాగ ఫలితమే నేడు స్వతంత్రం అని చెప్పారు డాక్టర్ అంబేద్కర్ దయతోనే నేడు రిజర్వేషన్లు ప్రక్రియ కొనసాగుతుందన్నారు నేను ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానంటే దానికి అంబేద్కర్ పుణ్యమే అని తెలిపారు రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు అలాంటి వారి అడుగుజాడలో నడవాలని ఆయన చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పంచుతుందని ఆయన అన్నారు మహిళలకు ఉచిత బస్సు



ప్రతి అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత కరెంటు పేదవాడికి సన్న బియ్యం తో పాటు అర్హులైన వారికి రేషన్ కార్డు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ టౌన్ అధ్యక్షులు పేరాల వీరేష్ కార్యనిర్వాహన అధ్యక్షులు జుమ్మిలాల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూలా అశోక రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర జనార్ధన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు మాజీ మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు దుంపల కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్ గిలకత్తుల ప్రియలత రాము గౌడ్ ఫతేపురం సరిత కందుకూరి అంబేద్కర్ ఫతేపురం సుధాకర్ శపటీఎం లక్ష్మి ్మ కందుకూరు లక్ష్మయ్య వంగాల దానయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుమలగిరి జనవరి 26 ప్రభాతవార్త**

తుంగతుర్తి నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రంగుల జెండాలు ఎగరవేశారు ఆయా మండల కేంద్రంల తోపాటు తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాలలో ముందు నూతనంగా గెలుపొందిన సర్పంచులు గ్రామపంచాయతీలో వద్ద మూడు రంగుల జెండాలను ఎగరవేశారు దాంతోపాటు మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేశులు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లాజర్ వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మహిళా సంఘం కార్యాలయంలో మహిళా సంఘం



అధ్యక్షురాలు మరియు వివిధ పార్టీల కార్యాలయం ముందు ఆయా మండల శాఖ అధ్యక్షులు మూడు రంగుల జెండాలను ఎగురవేశారు దాంతోపాటు తిరుమలగిరి మండల కేంద్రంలో టీ డబ్ల్యూ హెచ్ 143 సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండాను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరిప్రసాద్ మూడు రంగుల జెండాలను అనంతరం పోలీసులు నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

## ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు

**తుంగతుర్తి. జనవరి 26. ప్రభాతవార్త**

77 వ,గణంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ఎండి గౌస్ పాషా జాతీయ జండా ఆవిష్కరించారు.తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయంలో ఎమ్మార్వో దయానంద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేష్ కుమార్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై క్రాంతి కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిప రమేష్ బాబు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బోయిని లింగయ్య, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపిఓ కృష్ణ, మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం అశోక్ కుమార్, పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ లింగా నాయక్, ఉప కోశాధికారి కార్యాలయంలో ఎస్ టి ఓ లక్ష్మి ్మ, గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు రంగారావు, ఏరియా ఆస్పత్రి లో సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ రజిత, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ శ్రీజ, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి రవి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటిపారుదల శాఖ కార్యాలయం) కార్యాలయంలో అజయ్,విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సురేందర్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి సురేష్, రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ బడే సాబ్, లైన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు పాలవరపు సంతోష్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఆర్డిఆర్ నివాసం) లో పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మండలంలోని వివిధ గ్రామాలలో నీ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు, మండల కేంద్రంలోని అన్ని గురుకుల పాఠశాల తో పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, యువజన సంఘాల కార్యాలయంలో అధ్యక్షులు, తదితరులు త్రివర్ణ పతాకాన్నీ ఎగురవేశారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,వివిధ యువజన సంఘాల నాయకులు తదితరులు



# సూర్యాపేట వార్త



## ఊరూరా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నూతనకల్.. జనవరి 26 ప్రభాతవార్త**



..గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, వాణిజ్య,పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాని ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ ఆశ్రిత రెడ్డి, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం వెంకటరెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ రవికుమార్, విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ ప్రణయ్ కుమార్, ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి రాములు నాయక్, నాగార్జున ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, రైతు వేదికలలో విస్తరణ అధికారులు బుసిగంపల జానయ్య,సాయి ప్రసాద్,మోనిక, భవ్య,సంక్షేమ వసతి గృహాలలో అధికారులు సుల్తాన్ అంజయ్య, లింగరాజు,జ్యోతి, లయన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు బందు కృష్ణయ్య,పెన్షన్ల సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు బాషానపల్లి మల్లయ్య, తెలంగాణ గ్రామీణ వైద్యుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు డాక్టర్ ఎస్ కే నాగుల్ మీరా, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, రెడ్డి సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు చిదుముళ్ళ గంగారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతు పొలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నూతనకల్.. జనవరి 26 ప్రభాతవార్త..**



మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను రైతుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి రైతులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు.జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలను పిచ్చి బార్డర్లో సైనికులు మన యావత్ భారతదేశాన్ని కాపాడడానికి అహర్నిశలు ఎలా శ్రమిస్తున్నారో, దేశంలోని ప్రజలందరికీ తిండి పెట్టడానికి రైతులు అంతే శ్రమ చేస్తున్నారని రైతుల యొక్క శ్రమను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆ సదుద్దేశంతోనే వ్యవసాయ క్షేత్రంలో ఆ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**మద్దిరాల /జనవరి 26 :ప్రభాత వార్త**

:ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వీరన్న తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దారు వంశీ రాజ్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి ని అనిషారుహి వెలుగు కార్యాలయంలో శ్రీనివాస్ రీజోనెన్స్ పాఠశాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు పంచాయతీ కార్యాలయాల్లోనూ అనుబంధ సంస్థ సంఘాల కార్యాలయాలలోనూ జెండాను ఎగరవేసి మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో ముక్కాల ఆవిల మల్లు యాదవ్ ఎస్ ఏ రజాక్ పాల బిందెల శ్రీనివాస్ శ్రీరామ్ శెట్టి వెంకన్న వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు





చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడ వాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. పల్లె పల్లెలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో జడ్జీ మహంతి వైష్ణవి, ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరాబాయి, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి, ఏసిపి కార్యాలయంలో ఏసిపి మధుసూదన్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మథకుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విజయ్, సిహెచ్‌సిలో డా॥అలివేలు, టిఎస్.బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ విజిత, సింగిల్‌విండో కార్యాలయంలో సిఈఓ రమేష్, ఓఎ కార్యాలయంలో ముత్యాల నాగరాజు, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గ్రామ గ్రామాన పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల పంచాయతీల నూతన సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా రాజకీయ పార్టీల కార్యాలయాలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పంచాయతీ నిధులు కేటాయిస్తాం

: సర్పంచు ఎన్నెపల్లి ధనలక్ష్మీ వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని ఆరెగూడెం నూతన సర్పంచు ఎన్నెపల్లి ధనలక్ష్మీ వెంకట్‌రెడ్డి అన్నారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామ పంచాయతీలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ నిధుల నుంచి 2 శాతం నిధులను విద్యాభివృద్ధికి కేటాయిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు సామ రాంరెడ్డి కుమారుడు సామ నర్సిరెడ్డి పాఠశాలకు రూ.20 వేల విలువచేసే ప్రింటర్‌ను బహుకరించారు. ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాచెపల్లి ప్రవీణ్‌కుమార్ బహుమతులను సమకూర్చారు. శివాజీ యూత్ వారు రూ.5 వేలు, వార్డు సభ్యులు గంగనబోయిన శ్రీశైలం రూ.4 వేలు, పల్లె లింగస్వామి రూ.3 వేలు, అనంతుల వెంకటేశం రూ.2 వేల చొప్పున పాఠశాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వేణుగోపాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.కవిత, ఉప సర్పంచు సత్యనారాయణ, వార్డు సభ్యులు సామ జనార్ధన్‌రెడ్డి, సామ నర్సిరెడ్డి, దాచెపల్లి ప్రవీణ్‌కుమార్, దాచెపల్లి శ్రీనివాస్, ఎన్నెపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మునగాల అమరేందర్‌రెడ్డి, గంగనబోయిన శ్రీశైలం, పల్లె లింగస్వామి, అనంతుల వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, ఎఎపిసి చైర్మన్ అఖిల, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

# చౌటుప్పల్ వార్త



## తాను పోతూ మరో 50 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఆర్టీసి డ్రైవర్ నాగరాజు

చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త



తాను పోతూ మరో 50 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సంఘటన సోమవారం చౌటుప్పల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన ఆర్టీడి డ్రైవర్ కె.నాగరాజు(56)హైద్రాబాద్ నుంచి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతున్నాడు. మియాపూర్ నుంచి విజయవాడకు బయలుదేరగా సోమవారం మధ్యాహ్నం చౌటుప్పల్ సమీపంలోకి రాగానే గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ నాగరాజు చాకచక్యంగా బస్సును రోడ్డు పక్కన నిలిపాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెల్తున్న క్రమంలో మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. కాగా గుండెపోటుకు గురైనా తాను నడుపుతున్న బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరుగొద్దన్న లక్ష్యంతో బస్సును పక్కను నిలిపి తనకు విధుల పట్ల ఉన్న అంకిత భావాన్ని ఆయన మృత్యువుతో పోరాడుతూ ప్రదర్శించిన తీరును ప్రయాణికులు అభినందించారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఏపీవోగా ప్రశంసా పత్రం అందజేత



సూర్యాపేట, జనవరి 26, ప్రభాతవార్త ;

పెన్ పహాడ్ ఏపీవో గా పనిచేస్తున్న వల్లోజు రవి ఉత్తమ ఏపీఓ గా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన వారిని గుర్తించి సేవ పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. తాను చేసిన పనులను గుర్తించడం ఉత్తమ పురస్కారం అందుకోవటం నాలుగో సారిగా తెలిపారు. భవిష్యత్తు లో ఉపాధి హామీ పనులు కూలీలకు కల్పించడం లో ముందుంటామన్నారు.

## ఉత్తమ అవార్డు పొందిన వ్యవసాయ విస్తరణ అధికారి

.నూతనకల్.. జనవరి 26 ప్రభాతవార్త.



.వ్యవసాయ శాఖలో గత ఎనిమిది సంవత్సరాల నుండి ఉత్తమ సేవలు చేసినందుకుగాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా మండల కేంద్రంలోని తాళ్ల సింగారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా సేవలు అందించిన సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, ఎస్పీ నరసింహా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు దక్కడం సంతోషకరమని పేర్కొన్నారు.అధికారికి అవార్డు రావడం పట్ల క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల రైతులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గండూరి బ్రదర్స్ వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్యాపేట టౌన్, జనవరి 26, ప్రభాతవార్త



:నమ్మకమైన సేవలతోనే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల గండూరి బ్రదర్స్ వద్ద భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం గండూరి శంకర్ 72వ పుట్టినరోజు, గండూరి బ్రదర్స్ 23వ వార్షికోత్సవం సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా వస్త్ర వ్యాపారంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపుతో నమ్మకమైన సేవలను అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, ప్రధాన కార్యదర్శి సింగరికొండ ప్రదీప్, గుంటి మధుసూదన్,పాపని యాదగిరి,కర్నాటి సురేందర్, యలగందుల సుదర్శన్, దూలం నగేష్,భానుపురి చిట్ ఫండ్స్ ఎండి బచ్చు శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాజిరెడ్డిగూడెం, జనవరి26 (ప్రభాత వార్త):



జాజిరెడ్డిగూడెం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం భారత రాజ్యాంగం విశిష్టతను, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను వక్తలు కొనియాడారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి విలువలు భారతదేశ బలమైన పునాదులని పేర్కొంటూ, ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తితో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నిడమనూరు ప్రభాతవార్త

జనవరి26 మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాల లో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జంగాల కృష్ణయ్య జాతీయ జెండాను ఎగురవేశారు అదేవిధంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో శేషు రాజు సంధ్య మొట్టమొదటిసారిగా జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు పోలీస్ స్టేషన్లో ఉప్పు సురేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు గౌతమ్ జాతీయ జెండాను ఎగరవేశారు, మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయల యా ల లో సెక్రటరీలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకత సత్యం డిటి హరిచంద్ర ప్రసాద్, మోహనకృష్ణ శేషు రాజు శ్రీనివాస్, ఆర్ ఐ లు ఈశ్వర్, ఆఫీజ్, రాజిరెడ్డి జీపిఒ నజీర్ ప్రసాద్, అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విశేష అలంకరణలో విశ్వేశ్వరుడు

**నేరేడుచర్ల జనవరి 26 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం విశ్వేశ్వర స్వామి విశేష అలంకరణలో దర్శనమిచ్చారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి మాఘమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు

## సర్పంచ్ మండల సంఘ అధ్యక్షులుగా గాయం త్రివేణిగోపిరెడ్డి

**మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన మేళ్ళచెరువులో జరిగిన మండలస్థాయి సర్పంచ్ల సమావేశములో సర్పంచ్ మండల సంఘ అధ్యక్షులుగా కందిబండ సర్పంచ్ గాయం త్రివేణి గోపిరెడ్డిని ఎన్ను కొన్నారు. ఉపాధ్యక్షులుగా జగ్గుతండ సర్పంచ్ బాణోతు మంజులసుధాకర్నాయక్, ప్రధాన కార్యదర్శిగా రేవూరు సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్యను ఎన్నుకున్నారు. ఈ సమావేశములో అన్ని గ్రామాల సర్పంచ్లు, మండల పెద్దలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభూ చైర్మన్గా వెండ్లి లచ్చయ్య

**మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణములో సోమవారం నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ చైర్మన్ గా పెండ్లి లచ్చయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వ హణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డితోపాటు వేదపండితులు, గ్రామపెద్దలు, మహాశివరాత్రి జాతర కమిటీల సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు



**మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్బ ముగా శ్రీస్వయంభూ శివలింగమునకు మహాన్యాస పూర్వక రుద్రాబి షేకములు, అన్నాభిషేకములు, బిల్వఆర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాదవితరణ, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివ విష్ణువనశర్మ, శివ ధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బహుమతుల ప్రధానోత్సవం

**మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త:**



మండలంలోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల సంధర్భముగా ప్రదానోపాధ్యాయురాలు షేక్ ఫాతిమాబేగం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్యయాదవ్ చేతులమీదుగా బహుమతులను అందచేసారు. గౌరవప్రదంగా పాఠశాల తరపున సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులను సత్కరించారు. వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు కన్నుల పండువుగా జరిగాయి. విద్యార్థులకు క్రీడాపరికరములను సర్పంచ్ బహుకరించారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఓరుగంటి దుర్గాభవాని, ఉపాధ్యాయులు కోటా సర్సింహారావు, శ్రీరంగరాజు, రామ లింగేశ్వరరావు, శ్రీనివాసరావు, సబిత, రవి, నాగవాసిని, వార్డుసభ్యులు నేరేళ్ళ నరసింహారావు, వెంకట్రావు, నాగలక్ష్మి, నరేశ్, విజయ్ కుమార్, రామకోటమ్మ, క్రిష్ణ, కల్పన, వెంకటగిరి, సుజాత, కాశయ్యతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భావన ఋషి పవలింపుసేవా మహోత్సవం

**మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీ శివభక్త మార్కేండెయస్వామి ఆలయములో శ్రీభావనా ఋషి భద్రావతి దేవి కళ్యాణమహోత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా పవళింపుసేవా మహోత్సవం, పల్లకీ సేవలు, అభిషేకములు, ఆరాధనలు, అర్చనలు, వివిధ పూజాకార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, మోహనకృష్ణ రాచార్యులు, బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి, పోశం వీరారెడ్డి, నాగేళ్ళ శంభిరెడ్డి, పద్మశాలిసంఘ పెద్దలు, మురళి, రాపోలు వీరమోహన్, సామిలేటి రంగారావు, చిన్నం వీరమల్లు, మిట్టకోలు సాయి, అవ్వారు రాజు, గోనే చిన్న ఆంకయ్య, పాగాల రామమోహన్రావు, గోలి శ్రీనివాసరావు, నాగరాజు, దామెర్ల అంజి, చిట్టిప్రోలు పవన్, జిల్లా నారాయణ, రాజేశ్తో పాటు పెద్దసంఖ్యలో పద్మశాలీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం పొందిన తహసిల్దార్ బండ కవి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 26, ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ మండల తహసీల్దార్ బండ కవిత జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించు కొని జిల్లా కేంద్రంలో జరిగి న కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పనార్ చేతుల మీ దుగా ఉత్తమ సేవలకు గాను సోమవారం జిల్లా ఉత్తమ తహ సీల్దార్ గా ప్రశంసా పత్రం పొందా రు. అలాగే మండలం లోని లింగగిరి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ అసి స్టెంట్ ఇందిరాల రామకృష్ణ ఉత్తమ సేవల కు ప్రశంసా పత్రా న్ని పొందారు. హుజూర్ నగర్ ఐసిడిఎస్ పరిధిలోని పట్టణ 5 వ అంగన్ వాడి సెంటర్ కు చెందిన ఆకుల రజినీ కి ఉత్తమ అంగన్వాడీ టీచర్గా ప్రశంసా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పత్రాన్ని పొందారు.



## ఉత్తమ అవార్డు గ్రహీత సతీష్కు అభినంధనలు

**మేళ్ళచెరువు జనవరి 26 ప్రభాతవార్త:**

మండలములోని కందిబండ సెక్టార్కు చెందిన మండల ఉప వ్యవసాయ అధికారి, టి. సతీష్కుమార్ సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలలో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు లభించిన సంధర్భముగా మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మతో పాటు పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది హర్షం వ్యక్తంచేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసిల్దార్ స్రవంతి

### గరిడేపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గరిడేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ స్రవంతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరోజ, పోలీస్ స్టేషన్లో ఎస్సై చలి కంటి నరేష్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**హుజూర్ నగర్ క్రైమ్, జనవరి 26, ప్రభాతవార్త :**



77వ గణతంత్ర వేడుకలు హుజూర్ నగర్ లో ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవం సంధర్భంగా సోమవారం కోర్టు ప్రాంగణంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ ,అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో లాయర్లు ,సిబ్బంది పాల్గొన్నారు . హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో సీఐ చరమందరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించారు.అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ బాబు, ఏఎస్ఐ బలరాంరెడ్డి, హెడ్కానిస్టేబుళ్లు శ్రీనివాసరెడ్డి, సురేష్, కానిస్టేబుళ్లు వినోద్, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చింతలపాలెం (ప్రభాతవార్త) జనవరి 26:** మండల కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా ప్రజల నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా తాసి ల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సూరయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సందీప్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో శశాంక్, లు పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో పతాకావిష్కరణ చేసి, పలువురు వారి యొక్క అమూల్యమైన సందేశాలని ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోళ్లు పెట్టిన చిచ్చుకు...

**ఇరువర్గాల మధ్య ఘర్షణ - ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**మిర్యాలగూడ, జనవరి 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ సమీపంలోని రవీందర్ నగర్‌లో సోమవారం ఉదయం కోళ్ల మధ్య జరిగిన వివాదం తీవ్ర ఘర్షణకు దారి తీసింది. రవీందర్ నగర్‌కు చెందిన తూడి మహేందర్ రెడ్డి పై పొరుగింటి వ్యక్తులు కత్తి, రాడ్లతో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మహేందర్ రెడ్డి తన ఇంటి వద్ద ఉండగా, పక్కింటి యజమాని శనిగారపు పాపయ్య కరుణకు చెందిన కోళ్లు మహేందర్ రెడ్డి పెరట్లోకి రాగా ఆయన పెంచుకున్న ఆకుకూరలు, మొక్కలను తినడంతో వాటిని వెళ్లగొట్టారు. ఈ విషయమై మాట్లాడేందుకు మహేందర్ రెడ్డి పాపయ్య ఇంటి వద్దకు వెళ్లగా, పాపయ్య భార్య కరుణ వారి కుమారుడు కలిసి గొడవ పడినట్లు తెలిపారు. అదే క్ర మంలో కత్తితో దాడి చేసి, రాడ్లతో ఎడమ భుజంపై కొట్టినట్లు తెలిపారు. మహేందర్ రెడ్డి ఎడమవేతి మనికట్టు వద్ద గాయపడినట్లు పేర్కొన్నారు. వారి అరుపులు విన్న ఆయన బావ నంద్యాల వేణుధర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని గొడవను ఆపేందుకు ప్రయత్నించగా, అతనిపై కూడా రాడ్లతో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా స్థానికులు గాయపడిన వారిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితులు మిర్యాలగూడ గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.



# కుదేలవుతున్న నార్ముల్ డైయిరీ

**తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మదర్ డైయిరీ**

**15 రోజులకే చైర్మన్ రాజీనామా ,నాటకీయ పరిణామాలు**

**లాకౌట్ దిశగా అడుగులు.**

**ప్రశ్నార్థకంగా పాడి రైతుల భవితవ్యం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

నార్ముల్ డైయిరీ (మదర్ డైయిరీ) తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. కోట్ల రూపాయల్లో పేరుకుపోయిన పాల బిల్లుల బకాయిలు, పాలసరఫరా అంతరాయం, అంతర్గత రాజకీయ వైరుధ్యాలు సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతున్నాయి.బాధ్యతలు స్వీకరించిన కేవలం 15 రోజులకే చైర్మన్ తన పదవికి రాజీనామా చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అనారోగ్య కారణాలనే చూపుతూ చైర్మన్, డైరెక్టర్ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఇటీవల చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన కొత్త ప్రభాకర్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖను ఇచ్చారు. అయితే ఈ రాజీనామా వెనుక ఆర్థిక సంక్షోభం, రాజకీయ ఒత్తిళ్లు, అంతర్గత విభేదాలే ప్రధాన కారణాలన్న ప్రచారం జోరుగా సాగుతోంది.ఇదిలా ఉండగా, కోట్లల్లో పేరుకుపోయిన పాల బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడంతో పాడి రైతులు అరిగోసలు పడుతున్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలు పోసుకుంటే డబ్బులు రావు, పోయకపోతే జీవనం లేదు అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పరిస్థితి ఇలానే కొనసాగితే లాకౌట్ దిశగా మదర్ డైయిరీ వెళ్లే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలుచోట్ల పాల సేకరణ తగ్గిపోవడం, ఉద్యోగుల్లో అసంతృప్తి పెరగడం సంస్థ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోంది.మరోవైపు, ఈ వ్యవహారం ప్రభుత్వ పెద్దల చేతుల్లోకి వెళ్లినట్లు సమాచారం. నార్ముల్ డైయిరీ ఆర్థిక పరిస్థితిపై సమగ్ర నివేదిక కోరినట్లు, త్వరలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు చెబుతున్నాయి.అయితే, రైతులకు వెంటనే బకాయిలు చెల్లించకపోతే పరిస్థితి మరింత చేజారుతుందని, డైయిరీ వ్యవస్థపై ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతింటుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి,నార్ముల్ డైయిరీ సంక్షోభం కేవలం సంస్థ సమస్యగా కాకుండా, వేలాది పాడి రైతుల జీవన సమస్యగా మారింది.

**లాకౌట్ దిశగా మదర్ డైయిరీ..?...**

ఉద్యోగులకు జీతాల చెల్లింపుల్లోనూ జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే మదర్ డైయిరీలో లాకౌట్‌కు వెళ్లే ప్రమాదం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. లాకౌట్ జరిగితే పాడి రైతులతో పాటు వినియోగదారులపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

**రాజకీయ వైరుధ్యాలే కారణమా?.**

.డైయిరీ పాలనలో ముదిరిపోకాన పడుతున్న రాజకీయ వైరుధ్యాలే ఈ సంక్షోభానికి ప్రధాన కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బోర్డు స్థాయి నిర్ణయాల్లో ఏకాభిప్రాయం కరువై, పరస్పర ఆరోపణలతో వ్యవహారం చేతులు దాటినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మదర్ డైయిరీ వ్యవహారాలు పూర్తిగా ప్రభుత్వ పెద్దల చేతుల్లోకి వెళ్లినట్లు తెలుస్తోంది.

**రైతుల భవితవ్యం ఏంటి?.**

..పాడి రైతులే డైయిరీకి మూలాధారం. కానీ నేడు వారి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. తక్షణమే బకాయి పాల బిల్లులు విడుదల చేయకపోతే ఉద్యమాలకు దిగే పరిస్థితి ఉందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని నార్ముల్ డైయిరీని ఆర్థికంగా గట్టెక్కించి, పాడి రైతులకు న్యాయం చేయాలన్న డిమాండ్ అన్ని వర్గాల నుంచి వినిపిస్తోంది. లేకపోతే ఒకప్పుడు ఆదర్శంగా నిలిచిన నార్ముల్ డైయిరీ, చరిత్రలో మరో విఫల సహకార సంస్థగా మిగిలిపోయే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఉత్తమ అవార్డు పొందిన మండల అధికారులు

**మోతె, జనవరి 26 ప్రభాత వార్త.**





.మోతె మండలంలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అవార్డులు అందజేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్‌గా వెంకన్న, ఉత్తమ ఎంపీడీవోగా ఆంజ నేయులు, ఉత్తమ వ్యవసాయ అధికారినిగా అరుణ, ఉత్తమ వైద్యాధికారిగా భవాని, ఉత్తమ పీహెచ్ఎన్‌గా విజయలక్ష్మి మలు ప్రశంసాపత్రాలతో పాటు అవార్డులు స్వీకరించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, తాము చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషకరమని తెలిపారు. అనంతరం వారికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రశంస పత్రం అందుకున్న లైన్మెన్ బాల నరసింహ్మా

**బీబీనగర్, జనవరి 26 ప్రభాతవార్త:**

భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా బీబీనగర్ పట్టణానికి చెందిన లైన్మెన్ ర్యాకల బాల నర్సింహ్మా సోమవారం జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# దివ్యాంగులకు లాప్టాప్ ట్యాబ్ స్కూటీలు పంపిణీ

**దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తా ఎమ్మెల్యే సామేలు**

**తిరుమలగిరి జనవరి 26 ప్రభాతవార్త.**



దివ్యాంగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులకు ఆయన నాలుగు ఎలక్ట్రిక్ స్కూటర్లు రెండు లాప్టాప్ లు ఒక ట్యాబ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, స్వావలంబనతో జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దివ్యాంగుల దైనందిన జీవితాన్ని సులభతరం చేయడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా, వారి విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎలక్ట్రిక్ స్కూటర్ల ద్వారా దివ్యాంగులు స్వతంత్రంగా ప్రయాణించగలుగుతారని, భవిష్యత్తులో కూడా దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి డబ్ల్యూ ఓ నరసింహారావు సిడిపిఓ ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగమ్మ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు కందుకూరి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ కార్యనిర్వాహ అధ్యక్షుడు జమ్మిలాల్ కందుకూరి అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ క్రీడల్లో విజేతలకు యువసేన యూత్ బహుమతులు



**అడ్డగూడూరు, జనవరి 26 (ప్రభాత వార్త):**

మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామానికి చెందిన యువసేన యూత్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. చిన్నారులను ప్రోత్సహించే ఉద్దేశంతో బహుమతులు అందజేయడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గ్రామ యువత చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని మరింత పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క బాబు, యూత్ అధ్యక్షుడు, ఉప్పసర్పంచ్ సోలిపురం నవీన్, తోట నాగేష్ నాయుడు, వార్డు సభ్యులు గుగ్గిళ్ల భరత్, గుండు రజిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేయని రైతు వేదిక

**అడ్డగూడూరు, జనవరి 26 (ప్రభాత వార్త):**

మండలంలోని చౌళ్లరామారం క్లస్టర్ రైతు వేదిక వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ప్రభుత్వ భవనంగా గుర్తింపు పొందిన రైతు వేదికలో, దేశానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన గణతంత్ర దినోత్సవ రోజున కూడా జాతీయ జెండా ఎగరకపోవడం ఏఈవో నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. జెండా ఆవిష్కరించాలని మండల వ్యవసాయ అధికారి ఆదేశాలను పట్టించుకోని ఏఈవో ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై సంబంధిత ఏఈవోను వివరణ కోరగా, రైతు వేదికలోని లోపలి గదికి తాళం చెవి అందుబాటులో లేకపోవడంతో జాతీయ జెండాను ఎగరవేయలేకపోయామని, అదే సమయంలో తాను మరో కార్యక్రమానికి హాజరై ఉన్నానని తెలిపారు. అయితే ఆమె గణతంత్ర దినోత్సవం రోజున రైతు వేదిక వద్దకు రాలేదని, ఎక్కడ జెండా కార్యక్రమానికి హాజరు కాలేదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న గోనె మధు

**తుర్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ కార్యాలయంలో భూ సేకరణ విభాగంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గోని మదు కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డును జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం అందజేశారు .ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు మధు కు అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. రాబోవు కాలంలో మరిన్ని మంచి అవార్డులు తీసుకొని మండలానికి, గ్రామానికి పేరు తీసుకురావాలని పలువురు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

## ఉత్తమ విద్యుత్ శాఖ ఏఈ గా అవార్డు అందుకున్న బిక్షపతి



**తుర్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలం విద్యుత్ ఏఈ బిక్షపతి ఉత్తమ ఏఈగా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల విద్యుత్ ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఈ బిక్షపతి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం నా ఒక్కరి వల్ల కాదని ఇది మా మొత్తం సెక్షన్ కుటుంబం సాధించిన విజయమని ఆర్టిసన్ నుండి ఫోర్ మెన్ సబ్ ఇంజనీర్ వరకు ప్రతి ఒక్కరు చూపిన కష్టం నిబద్ధత బాధ్యత భావం టీం స్పిరిట్ అవే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయని, అందరూ నాతో పాటు నిలబడి ప్రతి పనిని మీ పని లాగా భావించి చేసిన సహకారం లేకపోతే ఈ గౌరవం సాధ్యం అయ్యేది కాదని అన్నారు. ఈ అవార్డు నా పేరుతో వచ్చిన అది మన అందరి గౌరవం మన అందరి సెక్షన్ ప్రతిష్ట అలాగే మనమందరముకే కుటుంబంలో కలిసి పని చేస్తూ మరిన్ని విజయాలు సాధిద్దామని అన్నారు

## దత్తాయి పల్లిలో మరోసారి పులి బీభత్సం

**తుర్కపల్లి ,జనవరి 26 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మరోసారి పులి బీభత్సం చేసింది .సోమవారం గ్రామానికి చెందిన గొట్టే శ్రీశైలం బావి దగ్గర లేగ దూడను కొరికి చంపివేసింది ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా రెండు మూడు మండలాల్లో సంచరిస్తున్న పులి దత్తాయ పల్లి గ్రామ అడవి ప్రాంతంలో తిరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు .గ్రామంలో ఉన్న వ్యవసాయ బావి వద్దు అన్న పశువులను, మేకలను గొర్రెలను ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి కట్టేయాలని సూచించారు. ఎలాంటి ఆనవాళ్లు అనుమానాలు వచ్చిన వెంటనే ఫారెస్ట్ అధికారులు, పోలీసులకు తెలియజేయాలని అన్నారు. వెంకటాపురం, వీరారెడ్డిపల్లి, తిరుమలపురం ,వాసాలమర్రి గ్రామ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పులి సంచరిస్తుందని అందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఫారెస్ట్ అధికారులకు సహకరించి పులిని పట్టించే ప్రయత్నాలు చేయాలని అన్నారు

## నూతన కమిషనర్‌కు ఘన సన్మానం

**ఆలేరు, జనవరి 26, ప్రభాతవార్త :**



ఆలేరు నగర పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కే. శ్రీనివాస్ రెడ్డి బహదూర్‌పేట 6వ వార్డు కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బహదూర్‌పేట బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజాసేవకు నీ బద్దతో ముందుకు సాగుతామని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ కుండే సంపత్, కుళ్ల వెంకటేష్, అంకిరెడ్డి కృష్ణ, సిద్ధులు, రాయపురం సుధాకర్, భాస్కర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సబండ వర్గాల అభ్యున్నతి కొరకు కృషి.



**ఆలేరు, జనవరి 26,ప్రభాతవార్త:**

సబ్బండ వర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేసినప్పుడే, సమాజ నిర్మాణం పటిష్టంగా జరుగుతుందని, టీఎం కే జే ఎఫ్ , జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ అన్నారు. ఆలేర్ పట్టణంలో సోమవారం టిఎంకె జేఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎలుగల కుమారస్వామి, ఆధ్వర్యంలో కొత్త లక్ష్మణ్ జన్మదిన వేడుకలు , సంఘ సభ్యులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎం కేజీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాదె వెంకట్, స్థానికులు ఎలుగల ఆంజనేయులు , ఎలుగల వెంకటేష్, ఎలుగల స్వామి, పగడాల రాంబాబు, చిరిగి శ్రీనివాసు , పోరెడ్డి శ్రీనివాసు, పత్తి రాములు, ఎలుగల పాపయ్య, తోట మల్లయ్య , తోట వెంకటయ్య, పూల మహేందర్,పోరెడ్డి ప్రసాద్, ఎలుగల మహేందర్, ఎలుగల భూపాల్, తోట భాస్కర్, తోట బాలరాజు, ఎలుగల శివుడు, సోమిశెట్టి వెంకటేష్ ,బాలరాజు, సత్యనారాయణ, మహేష్ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం రుస్తాపురం పల్లెపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు .అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఐక్యంగా నిలుపుతాయని అన్నారు .ఆలయ అభివృద్ధితో పాటు గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సోక్కుల మోహన్ రెడ్డి సర్పంచ్ పాంగల పవనీత బాలకృష్ణ, రుస్తాపురం సర్పంచ్ పడమటి సంతోష్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉత్తమ ఏఎస్ఐ గా ప్రకాష్ ఎంపిక.....



**రాజాపేట, జనవరి 26 ప్రభాతవార్త**

రాజాపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా చక్కటి విధులు నిర్వర్తిస్తూ, పోలీసుకు పూర్తి నిర్వచనం గా నిలుస్తూ , ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న ఏఎస్ఐ ప్రకాష్ ఉత్తమ ఏఎస్ఐగా ఎంపికై ఘనతంత్ర దినోత్సవం రోజు అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్పీ చేతులమీదుగా ప్రత్యేక సమావేశంలో ప్రశంసా పత్రం, అవార్డు అందించి అభినందించారు

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు అందజేత



**రాజాపేట, జనవరి 26, ప్రభాతవా**

గ్రణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం రాజాపేట లోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాళ్లపల్లిఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి ప్రవీణ్ నోటుబుక్కులు, పెన్నులు, పలకలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి ప్రవీణ్, మేకల శివప్రసాద్, పెద్దోళ్ల ప్రభాకర్, మామిడి చంద్రమోళి, ఆగుళ్ల మహేష్, రాంగల్ల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ తాళ్లపల్లి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రవీణ్ కి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు మరిన్ని సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## రెండు సంవత్సరాల తర్వాత జెండా ఎగురవేసిన సర్పంచులు



**రాజాపేట, జనవరి 26 ప్రభాతవార్త**

రెండు సంవత్సరాల తర్వాత సర్పంచులు గ్రామపంచాయతీల వద్ద జాతీయ జెండా ఉత్సాహంగా ప్రజల మధ్యన ఎగురవేశారు. సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆయా గ్రామాలలో వాడవాడలా జాతీయ జెండా ఆవిష్కరణలు జరిగాయి. యువజన సంఘాలు, పార్టీల నాయకులు, కుల సంఘాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బ్యాంకులు, పాల సొసైటీల వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. రాజపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇన్చార్జి తహసిల్దార్ వల్లపు ప్రదీప్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య యువజన సంఘ నాయకులు బెజుగం వినయ్ జాతీయ జెండా ఎగురవేయగా, మండల యువజన సంఘ అధ్యక్షులు మాత్మ గాంధీ విగ్రహం వద్ద నారికేల సమర్పణ చేసి పూలమాల వేశారు. రాజపేట గ్రామపంచాయతీ వద్ద సర్పంచి కోయ మధు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో నాగవేణి, ప్రభుత్వ వైద్యశాల వద్ద డాక్టర్ ఆమోస్, వివేకానందునికి విగ్రహం వద్ద రాక్స్ యూత్ సభ్యులు సట్టు నాని, బాలుర ఉన్నత పాఠశాల వద్ద తడక రాజు, మసీదు వద్ద తయ్యాబలి, అంబేద్కర్ విగ్రహం వద్ద మల్యాల భరత్, పాలకేంద్రం వద్ద మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ చందా రమేష్, జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మర్రిగూడ జనవరి 26 ప్రభాతవా

నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి నజీర ఆవిష్కరించి జాతీయ గౌరవాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచి లపంగి నరసింహ పాల్గొన్నారు అదేవిధంగా నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు పాల్గొన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతపై పలువురు ప్రసంగించారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ పోగాకు పెద్ద సైదులు, వెన్నమనేని సుధాకర్ రావు, వార్డు సభ్యులు లపంగి మహేందర్, ఎరుకల నిరంజన్, నాగిళ్ళ అంజమ్మ, పగిళ్ల దవలమ్మ, కొత్త లింగస్వామి, పంచాయతీ కార్యదర్శి నజీరా, ఫీల్డ్ అసిస్టెంట్ సల్వోజ్ యాదయ్య, మాజీ సర్పంచ్ నక్క వెంకటయ్య, బండి హనుమంతు, భీమనగోని యాదయ్య, సిరిపంగి శ్రీనివాస్, పగిళ్ల శంకర్, ఐతగోని శ్రీనివాస్, రావుల రాములు, నాగిళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తుల ఉత్సాహం మధ్య దేశభక్తి వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## గణతంత్ర దినోత్సవం నాడు త్రివర్ణ పతాకానికి అవమానం
## - మహనీయుల త్యాగాలకు అగౌరవం
## కార్యక్రమం ముగిసినా.. జెండా సంరక్షణ మరిచిన పంచాయతీ కార్యదర్శి



మర్రిగూడ జనవరి 26 ప్రభాతవా

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శివన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమం ముగిసిన వెంటనే సంబంధిత బాధ్యులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే రాత్రి 7:30 గంటల వరకు జాతీయ జెండాను, అలాగే మహనీయుల ఫోటోలను గౌరవప్రదంగా దించి గ్రామపంచాయతీ కార్యాలయంలో భద్రపరచే బాధ్యత ఎవరూ తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. జాతీయ పండుగ రోజున త్రివర్ణ పతాకాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడం మహనీయుల త్యాగాలకు అవమానమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి బాధ్యతారాహిత చర్యలు ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కినట్లేనని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనకు పంచాయతీ కార్యదర్శే పూర్తిగా బాధ్యత వహించాలా? లేక ఎవరు బాధ్యత వహించాలి అన్న అంశం ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. జాతీయ పతాకానికి గౌరవం చూపించడం ప్రతి పౌరుని కర్తవ్యమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన శివన్నగూడెం పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు? అన్న ప్రశ్నకు సమాధానం రావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కి పితృవియోగం



రాజాపేట జనవరి 26 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి తండ్రి ఉచ్చిత్తల పాపయ్య అనారోగ్యం బారిన పడి ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. సోమవారం ఆయన సొంత గ్రామం కొండ్రెడ్డి చెరువు గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఉపాధ్యక్షులు, ఎర్రగోకుల జస్వంత్, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం పలువురు సర్పంచులు మండల నాయకులు కార్యకర్తలు బాలలక్ష్మిని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన

తుర్కపల్లి, జనవరి 26 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ నేలికంటి సత్యం లు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల పోషణ ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బొందుగుల సబ్ సెంటర్ వద్ద రాత్రి వరకు ఎగురుతున్న జాతీయ జెండా

రాజాపేట, జనవరి 26 ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని పశు వైద్య శాల సబ్ సెంటర్ వద్ద ఎగరవేసిన జాతీయ జెండా రాత్రి వరకు అలాగే ఉంది. రాత్రి వరకు ఎగురుతున్న జాతీయ జెండా ఫోటోలను పలువురు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. జేఈవో సిద్దులు నిర్లక్ష్యం కారణంగానే ఈ తప్పిదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. జాతీయ జెండాను, గణతంత్ర దినోత్సవ వేడుకలను అవమానించిన నిర్లక్ష్యం చేస్తున్న సదరు ఉద్యోగిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## గట్టుప్పల్ పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మర్రిగూడ/గట్టుప్పల్ జనవరి 26ప్రభాతవా

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం గట్టుప్పల్ పోలీస్ స్టేషన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంజీవ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి గణతంత్రం రావడం ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని, వాటిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణతో పాటు చట్టసువ్యవస్థల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అలాగే ప్రజలు పోలీసులతో సహకరించి, శాంతి భద్రతలను కాపాడడంలో భాగస్వాములుగా ఉండాలని కోరారు. యువత మంచి విద్యతో పాటు దేశభక్తిని పెంపొందించుకొని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చండూరు మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి



చండూరు, జనవరి 26, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే, చండూర్ మున్సిపాలిటీ గ్యాస్ ఏజెన్సీ తీసుకువస్తానని బిజెపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. చండూరు మున్సిపాలిటీలోని ప్రజలు గ్యాస్ ఏజెన్సీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలలకు గ్యాస్ ఇబ్బందులు తొలగాలంటే మున్సిపాలిటీలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..బిజెపిపార్టీ అభ్యర్థులను గెలిపిస్తే చండూర్ మున్సిపాలిటీకి గ్యాస్ ఏజెనీని తీసుకొచ్చే బాధ్యత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర ఇంచార్జ్ ధనంజయ, జిల్లా కన్వీనర్ బొబ్బిలి మనోహర్‌రెడ్డి, కో కన్వీనర్ తడకమల్ల శ్రీధర్, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, పేర్ల గణేష్, ఇరిగి ఆంజనేయులు, బిజిలి యాదయ్యపార్టీ ప్రధాన కార్యదర్శులు బూతరాజ్ స్వామి, సోమశంకర్, పార్టీ నాయకులు కోమటి ఓంకారం, చనగోని శేఖర్, దోటి కిరణ్, మన్యం ప్రవీణ్, బొబ్బిలి శివ, భూతరాజు వేణు, పున్న అరుణోదయ, తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చండూరు, జనవరి 26, ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఎల్ మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, వార్డ్



ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో :చండూరు మున్సిపాలిటీలో గల ఆర్డీవో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఆర్డిఓ. శ్రీదేవి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, ఎంపీడీవో బి. యాదగిరి, తాసిల్దార్ రమాకాంత్‌శర్మ. వివిధ కార్యాలయ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన గౌడెల్లి యాదగిరి

... రాజాపేట జనవరి 26 ప్రభాతవార్త

రాజపేట మండలం బేగంపేట గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, గెలుపొందిన జట్టు ఆటగాళ్లకు సుమారు రూ. 20,000 విలువైన బహుమతులను గౌడెల్లి యాదగిరి సతీమణి గౌడెల్లి రాజేశ్వరి జ్ఞాపకార్థంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మండల సర్పంచ్ల ఫోరం నూతన కమిటీ



**మునగాల, జనవరి 26, ప్రభాతవార్త :**

గత నెల లో జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నూతనంగా సర్పంచులు గా బాధ్యతలు స్వీకరించిన వివిధ గ్రామాల సర్పంచులు సోమవారం మండల కేంద్రము లో ప్రత్యేక సమావేశంలో పాల్గొని మండల నూతన సర్పంచుల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గా గణపవరం సర్పంచ్ అమరబోయిన మట్టయ్య , ప్రధానకార్యదర్శి నర్సింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, గౌరవఅధ్యక్షులుగా విజయ రాఘవాపురం సర్పంచ్ సుంకర పిచ్చయ్య, ఉపాధ్యక్షులు గా బరాఖత్ గూడెం సర్పంచ్ చల్లా గురవయ్య,కోశాధికారిగా కృష్ణానగర్ సర్పంచ్ బేతం లలితా రామిరెడ్డి లను. ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, తాడువాయి సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మునగాల ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్. తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డ మల్లయ్య దిష్టిబొమ్మ తగల బెట్టడం అగ్రవర్ణాల ఆదిపత్యానికి పరాకాష్ట

**మునగాల,జనవరి 26, ప్రభాతవార్త :**



కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ ను చిత్రహింసలు పెట్టి తన మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై సుధీర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగం, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని ఉద్యోగ బాధ్యతలు నుండి డిస్మిస్ చేయాలని, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చలో కోదాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన కోదాడ మాజీ శాసనసభ్యులు లు బీసీబిడ్డ బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మలు తగలబెట్టడం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల అగ్రవర్ణాల ఆధిపత్యానికి పరాకాష్ట అని బిఆర్ఎస్ పార్టీ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెంది రెండు నెలలు కావస్తున్నా రాజేష్ కుటుంబానికి జరిగిన అన్యాయం పై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు స్పందించక పోవడం బాధాకరమన్నారు. బాధ్యుల పై చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజేష్ మృతికికారణమైన పోలీసు అధికారులను పాత్రధారులను సూత్రధారులను కాపాడుతూ వస్తున్న మంత్రి ఉత్తమ్ దంపతుల కుట్రకోణాన్ని ఈనెల 24న చలో కోదాడ కార్యక్రమం సందర్భంగా మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ భారీ ర్యాలీ బహిరంగ సభ లో బయట పెట్టారన్నారు, దీంతో వ్యక్తిగతంగా తమ యొక్క పదవులకు తమ రాజకీయ ఆధిపత్యానికి కోదాడ హుజూర్నగర్ ప్రజలు ముగింపు పలుకుతారని భయంతో ఉత్తమ్ దంపతులు కోదాడ నియోజకవర్గంలోని వివిధ మండలాల లో కాంగ్రెస్ పార్టీ అగ్ర కుల నాయకులను రెచ్చగొట్టి ఆదివారం బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మల దానానికి పూనుకోవడం దురదృష్ట కరమన్నారు. ఒక దళిత యువకుడి మృతిపై స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని పోరాడుతున్న బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మల దహనంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాక్షసానందం పొందటంతప్ప సాధించింది ఏమీ లేదన్నారు. రాజేష్ మృతి లో గత రెండు నెలలుగా జరుగుతున్న ప్రతి విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చ నియాంశమైందని, వాస్తవాలు ఏమిటో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రజల ముందు ఉంచారని, వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అధికార దర్పంతో విర్రవీగుతున్న ఉత్తమ్ దంపతులకు రానున్న కాలంలో ప్రజాకోర్టులో శిక్ష తప్పదు అన్నారు, దేశం మొత్తం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్న వేలకోదాడ నియోజకవర్గంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు జరగకుండా, ఉత్తమ్ దంపతుల రాజ్యాంగం అమల్లో అవుతుందా అని వారు ప్రశ్నించారు. చట్టాన్ని రాజ్యాంగాన్ని రక్షించాల్సిన పోలీసులు ఉత్తమ్ దంపతుల రాజ్యాంగానికి తలొగ్గి దళిత వర్గాలపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి లాకప్ డెత్ చేసి(చంపటం) న్యాయమా అన్నారు. రాజ్యాంగ బద్ధ పదవులు అనుభవిస్తున్న ఉత్తమ్ దంపతులకుఏమాత్రం రాజ్యాంగంపై నమ్మకం ఉన్న చట్టాన్ని గౌరవించి తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ఒక దళిత యువకుడు కార్ల రాజేష్ ని అక్రమంగా చిత్రహింసలు పెట్టి చంపిన ఎస్సై సురేష్ రెడ్డి ని వారి ఉద్యోగాన్ని ఉన్న విలువ ఒక దళిత యువకుడి ప్రాణానికి లేదని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశం లో బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, గట్టు గురుమూర్తి, రాజేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్లాంట్ బహుకరణ



**కోదాడ, జనవరి 26, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చిత్తలూరి కోటేశ్వరరావు , పిచ్చయ్య లు వారి తండ్రి, రెడ్ల కుంట గ్రామ మాజీ సర్పంచ్ చిత్తలూరి వెంకయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు రు. 40 వేల రూపాయలు విలువైన వాటర్ ప్లాంట్ బహుకరణ చేయడం జరిగింది. అట్టి మొత్తానికి సంబంధించి చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీగల నరేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లెల ప్రసాద్ , పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, గ్రామ పెద్దలు గంగవరపు లక్ష్మణరావు, కునుకుంట్ల రవి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్ , రవిచందర్ , బాబు, రవీందర్ రెడ్డి , జబ్బార్, బుల్లయ్య, వార్డ్ మెంబర్లు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**కోదాడ, జనవరి 26, ప్రభాతవార్త:**



దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు మరువలేనివని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మహిళా మండలి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, గ్రంథాలయం, మండల సమాఖ్య కార్యాలయం, మున్సిపాలిటీ, ఎమ్మార్వో, ఆర్డీవో మండల పరిషత్ కార్యాలయాల్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. కోదాడ పబ్లిక్ క్లబ్ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారి కి జిల్లా స్థాయి సేవా పురస్కారం......



**కోదాడ, జనవరి 26, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని ప్రాథమిక పశు వైద్యశాలలో పశువైద్య శస్త్రచికిత్సకులుగా పనిచేస్తున్న డాక్టర్ సిరిపురపు సురేంద్ర గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రమును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేందర్ భవిష్యత్తులో పశుపోషకుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బృందం



**అనంతగిరి జనవరి 26 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గాన్ని సోమవారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్ఎం షేక్ సలీమా బేగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ నకిరికంటి వీరభద్రమ్మ ఎల్లయ్య,ఉప సర్పంచ్ జి.రామకృష్ణల,వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సలీమా బేగం మాట్లాడుతూ తమ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి మోలిక వసతులు ఏర్పాటుకు గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అందరూ సహాయ సహకారాలు అందించి పాఠశాల విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల మోలిక వసతుల విషయంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని,విద్యార్థుల తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించి పిల్లల సంఖ్యను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం అందుకుంటున్న లైన్మెన్

**చిలుకూరు, జనవరి 26, ప్రభాతవార్త:**



మండలంలోని బేతవోలు గ్రామ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కుంట వెంకటేశ్వర్లు సోమవారం జిల్లా కలెక్టర్ రెండవసారి ఉత్తమ అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్తు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు వెంకటేశ్వర్లకు అభినందనలు తెలిపారు.

## సర్పంచ్ ఉదారత సొంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులు అందజేత

**అనంతగిరి జనవరి 26 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామ నూతన సర్పంచ్ బొల్లికొండ జయరాజు తన ఉదారతను చాటుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలు నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ వ్యక్తిగత ఖర్చులతో బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను వారి బలోపేతానికి ప్రజాప్రతినిధులు ఇలాంటి చొరవ చూపడం అభినందనీయమని,పాఠశాల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన సర్పంచ్ ను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేదికపై శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ చూపిస్తున్న ఆసక్తి తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెరగాలని,ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని వారు కోరారు. సర్పంచ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని, గ్రామ అభివృద్ధిలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం భవిష్యత్తులో మరిన్ని మోలిక వసతులు కల్పిస్తానని సర్పంచ్ బొల్లికొండ జయరాజు హామీ ఇచ్చారు.

# స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ /గట్టుప్పల్ జనవరి 26 ప్రభాతవా

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గట్టుప్పల్ మండలం నామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.ఆర్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి, ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించడమే భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. విద్యార్థి దశలో చదువు ఒక్కటే భవిష్యత్తుకు మార్గమని, అంబేద్కర్ గారు రాజ్యాంగ రూపకల్పన కోసం చేసిన కృషి, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని



పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పి.ఆర్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే సులభమైన పద్ధతిలో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశ నుంచే మంచిని అలవర్చుకొని, చెడును దూరం పెట్టి మహనీయుల ఆలోచన విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఐదు జిల్లాల్లోని 50 నుంచి 100 పాఠశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల ఫలితాలను పరిగణనలోకి తీసుకుని మరింత మందికి ఈ మెటీరియల్ అందేలా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి అధ్యక్షులు కంచుకట్ల సుభాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతమ్మల చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమనపల్లి రాములు, ఉపాధ్యాయులు రాజు, వెంకట్, లక్ష్మి, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దామెర భీమనపల్లి గణతంత్ర వేడుకలు

మర్రిగూడ :జనవరి 26 ప్రభాతవా

మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య, ఉప సర్పంచ్ యలగపల్లి లింగయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ హాజరయ్యారు. అలాగే ఒకటి నుంచి పన్నెండు వార్డుల వరకు చెందిన వార్డు సభ్యులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు బహుమతులు అందజేశారు. అంబేద్కర్ యువజన సంఘం దామెర భీమనపల్లి నాయకులు పాఠశాలకు పెయింటింగ్, రంగులు వేయించేందుకు ముందుకు వచ్చి తమ సహకారం అందించారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు వై. మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్, మీనా, అమీనా, గ్రామస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతంపేటలో గణతంత్ర వేడుకలు

మర్రిగూడ/గట్టుప్పల్ జనవరి 26ప్రభాతవా

అంతంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి కొంపల్లి సైదులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జాతీయ పతాకానికి గౌరవ వందనం చేసి దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు

## గట్టుప్పల్ తహశీల్దార్‌కు ఉత్తమ సేవ అవార్డు

మర్రిగూడ /గట్టుప్పల, జనవరి 26 ప్రభాతవా



మండల తహశీల్దార్ రాములు ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. మండలంలో ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించడం, భూ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయడంలో తహశీల్దార్ రాములు విశేష కృషి చేసినందుకు ఈ అవార్డును ప్రదానం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాములు మాట్లాడుతూ.. ప్రజల సహకారం, సహచర అధికారుల మద్దతుతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## రాంరెడ్డిపల్లిలో గణతంత్ర వేడుకలు



మర్రిగూడ జనవరి 26ప్రభాతవా

మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్ హాజరై, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువు ద్వారానే సమాజంలో గౌరవం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లప్పంగి నరసింహ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాడుగ అంజయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యుల కంటనీరు తుడిచిన తహసిల్దార్

మర్రిగూడ, జనవరి 26 ప్రభాతవా



ప్రభుత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, మరోవైపు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేదల పాలిట దేవుడిగా మారుతున్నారు మర్రిగూడ తహసిల్దార్ జక్రర్తి శ్రీనివాసులు. అధికార హోదా అంటే కేవలం ఆదేశాలు జారీ చేయడమే కాదు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమని తన కార్యాచరణతో నిరూపిస్తున్నారు. మండలంలో పలు కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యాలు, ఇతర అత్యవసర సమస్యలతో సతమతమవుతున్న విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీనివాసులు తన మిత్రబృందంతో కలిసి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మండల వ్యాప్తంగా 20 నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ.2,80,000 ఆర్థిక సాయం అందించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం, జెండా ప్రాంగణంలోనే బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం విశేషం. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తహసిల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా వింటూ, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపడమే కాకుండా, అవసరమైతే తన వంతు సహాయాన్ని అందించడం తహసిల్దార్ ప్రత్యేకతగా నిలుస్తోంది. "ఇది నా బాధ్యత కాదు" అనే భావనకు తావు ఇవ్వకుండా, "ఇది నా మానవత్వం" అనే దృక్పథంతో పనిచేయడం ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కడు కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాను. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నవారికి సేవ చేయడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తోంది" అని అన్నారు. ప్రజాసేవ అంటే పథకాలు అమలు చేయడమే కాదు, ప్రజల గుండెల్లో నమ్మకాన్ని నింపడమని తన పనితీరుతో చాటిచెబుతున్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

మునగాల, జనవరి 26 , ప్రభాతవార్త



:మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో పాఠశాలలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. పండుగ వాతావరణం లో అధికారులు ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ రామకృష్ణారెడ్డి , పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ వికాస్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్లపాటి ప్రమీల, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో బి రాజు, పిఏసిఎస్ సొసైటీ కార్యాలయంలో కార్యదర్శి రాజులు బసవయ్య, గ్రంథాలయంలో ఇంచార్జ్ అనంతుల శ్రీను జెండా ఎగరవేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాజకీయ పార్టీల నాయకులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి అగ్నిప్రమాదంలో చిన్నారులు మృతి

మర్రిగూడ ప్రభాతవా



హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలో శనివారం జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన ఇద్దరు చిన్నారులు నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లి గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. ఎర్రగండ్లపల్లి వాసులైన తోకల లక్ష్మి - యాదయ్య దంపతుల కుమారులు ప్రణీత్ (11), అఖిల్ (7) ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. స్కూలుకు సెలవు ఉండటంతో చిన్నారులు తల్లిదండ్రులు పనిచేస్తున్న ఫర్నిచర్ షాపు భవనంలోనే ఉన్నారు. తల్లిదండ్రులు పనినిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఫర్నిచర్ గదిలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు భవనమంతా వ్యాపించడంతో బయటకు రావలేని పరిస్థితిలో చిక్కుకున్న చిన్నారులు అగ్నికి ఆహుతయ్యారు. సంఘటన స్థలంలోనే వారు మృతి చెందడం అందరినీ కలచివేసింది. గత పదేళ్లుగా జీవనోపాధి కోసం హైదరాబాదులో ఫర్నిచర్ యజమాని వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న ఈ దంపతులు తమ పిల్లలకు మంచి భవిష్యత్తు కలగాలని ఆశించారు. ప్రణీత్ నాంపల్లి హోలియా పాఠశాలలో ఆరవ తరగతి, అఖిల్ రెండవ తరగతి చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు. బ్రతుకు బండిని నెట్టేందుకు కన్న ఊరును వదిలి వలస వెళ్లిన తల్లిదండ్రులకు ఈ ఘటన తీరని విషాదాన్ని మిగిల్చింది. చిన్నారుల మృతితో ఎర్రగండ్లపల్లి గ్రామం పూర్తిస్థాయిలో శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామస్తుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

## శివన్నగూడలో గణతంత్ర వేడుకలు

మర్రిగూడ జనవరి 26 ప్రభాతవా

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మూడు రంగుల మువ్వన్నెల జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ఆవిష్కరించారు. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులకు, మహిళా మండలి సభ్యులకు, యువజన సంఘాలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చి, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల వేషధరణ జనాలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ , గ్రామ ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ఆర్ఐ కు ప్రశంసా పత్రం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఉత్తమ సేవలు అందిస్తున్న గంభీరావుపేట మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ ప్రశాంత్ కు ఉత్తమ ప్రశంసా పత్రం పొందారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారము ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతులమీదుగా ఆర్ఐ ప్రశాంత్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందిస్తూ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందడాన్ని ఆర్ఐ ప్రశాంత్ ను ఈ సందర్భంగా తహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

## ఘనంగా శ్రీ అన్నచదోడ్ల మల్లిఖార్జున స్వామి కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో శ్రీ అంచం దొడ్ల మల్లికార్జున స్వామి కేతమ్మ, మెడలమ్మ కళ్యాణ మహోత్సవ సోమవారము వైభవం జరిగింది. పండితుల మంత్రోత్సవాలతో స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని దర్శించుకున్నారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్రావు, గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, యాదవ సంఘం అధ్యక్షులు చెరుకూరు దేవయ్య లతోపాటు సంఘ సభ్యులు, భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉత్తమ సేవలకుగాను పలువురు అధికారులకు ప్రశంసలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోఆయా శాఖల్లోఉత్తమ సేవలందించినందుకు గాను



అధికారులు సోమవారం జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.స్థానిక రక్షక భట నిలయములో పని చేస్తున్న రెండవ ఎస్ ఐ లక్పతి, కానిస్టేబుల్ శ్రీకాంత్, వ్యవసాయ శాఖలోపని చేస్తున్న కేతిరెడ్డి అర్చన, సిరిసిల్ల రెవెన్యూ శాఖలోజూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఓబులాపూర్ గ్రామానికి చెందిన చింతలతానం రాజు ప్రశంసలు అందుకున్నారు.

## భవాని నగర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాజీపేట్ జనవరి26(ప్రభాతవార్త)

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగురవేసిన 47 వ డివిజన్ కాంటెస్ట్కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగాజరుపుకుంటున్నామని,స్వాతంత్ర్య ఫలాలు భవిష్యత్ తరాలకు అందించే విధంగా , రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకుంటూ,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే అందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ కాసర్ల నాగేష్, సురేందర్, చిన్న,సవరాజేష్,యూత్ మెంబర్స్ వినోద్, అబ్బో, సుమన్, నరేష్, అఖిల్, రంజిత్, ఫోర్కాన్, బన్నీ, రంజిత్, కాంగ్రెస్ పార్టీ

## వే మేకర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూల పంపిణీ

ఆత్మకూరు (యం): ప్రభాతవార్త



వే మేకర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాల పాఠశాల విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించే లక్ష ్యంతో స్పోర్ట్స్ డ్రెస్‌లు, షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ వల్లూరి ఏసుదాస్, ముఖ్య అతిథిలు కావూరి సుధ సుజాత మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, శారీరక దృఢత్వాన్ని అలవాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మజ్జిగ బాలరాజు మాట్లాడుతూ, వే మేకర్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని, ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తాయని అన్నారు. ఈ సహకారంతో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంభోజు దనమ్మ శంకరయ్య , ఉపసర్పంచ్ యాస జనార్దనరెడ్డి, కార్యదర్శి రాఘవేంద్ర,తితిశిది చైర్మన్ కళమ్మ,ఫౌండేషన్ సభ్యులు వడపర్తి ఉదయ్,లీదీ అలిమ్, సంబరాజు ,వార్డు సభ్యులు,అఖిలపక్ష నాయకులు, మిత్ర యువజన సంఘం అధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్ గౌడ్, ఆదర్శ యూత్ అధ్యక్షులు యం మహేష్,మహిళా సంఘాల సభ్యులు,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ సిసిగా ప్రశంసా పత్రం

ఆత్మకూర్ యం జనవరి 26 ప్రభాతవార్త.



డిఆర్ డిఎ ఐకెపి మోత్కూర్ లో సిసి(కమ్యూనిటీ కోఆర్డినేటర్)గా విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన లోడి భాస్కర్ రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా ఉత్తమ సిసిగా ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,డిఆర్ డిఎ పిడి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బీబీనగర్, జనవరి 26 ప్రభాతవార్త:

77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎయిమ్స్ ఆస్పత్రి వద్ద ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్, మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి, వివిధ పార్టీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పంజాల ఆమాంజనేయ గౌడ్, గోలి ప్రణీత పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, పిట్టల అశోక్, సురకంటి సత్తిరెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, భువనగిరి సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న దొంతి రెడ్డి పంకజ్ రెడ్డి

పెద్దవూర జనవరి 26 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ జూనియర్ అసిస్టెంట్ దొంతి రెడ్డి పంకజ్ రెడ్డి పనులలో ఎటువంటి పెండింగ్ లేకుండా, ఎన్నికల విధులను విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను జిల్లా ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమాదేవి కార్యాలయ సిబ్బంది పంకజ్ రెడ్డికి ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్దవూర జనవరి 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులిమల కృష్ణారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ అయితగోని వెంకటయ్య గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, డి వై ఎఫ్ ఐ మండల కన్వీనర్ తరి రామకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ నడ్డి లక్ష్మయ్య, వార్డ్ మెంబర్ బొడ్డు వెంకట్ ,పాకాల అంజయ్య, ఊరే నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఊరే శ్రీను, బీసీ నాయకులు బాలా గౌడ్, కోక దేవదాస్, సీనియర్ నాయకులు తరి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం

బీబీనగర్, జనవరి 26 ప్రభాతవార్త:

మండలంలోని మహాదేవపురం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో



గెలుపొందిన విజేతలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల ప్రసన్న శ్రీనివాస్ చెక్కులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన గ్రామానికి చెందిన ఉమా కు 5000 రూపాయల, రెండో బహుమతి వెంగళ సోనీ 2500 రూపాయలు మూడవ బహుమతి మహమ్మద్ సహన వేయి రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మూలస్వామి, దండం జహంగీర్, వెంగళ భాస్కర్ రెడ్డి, దేవరకొండ రమేష్, ఆకుల ప్రవీణ్, పచ్చిమట్ల వంశీ గౌడ్, ఆకుల అ ఖిల్, సాయి కుమార్, మునిగళ్ళ మధు, వెంగళ భాను, మునిగళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయాలను కొనసాగిస్తా

గంగారపు అజయ్ ఆదాం

ధర్మసాగర్, జనవరి 26 (ప్రభాతవార్త)

:తన తండ్రి కీర్తిశేషులు గంగారపు ఆదాము ఆశయాలను నిరంతరం కొనసాగిస్తానని గంగారపు అజయ్ ఆదాం తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్ మండలంలో (జి.ఏ.ఎస్.ఎఫ్) గంగారపు ఆదాము శాంత ఫౌండేషన్‌ను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ఉప సర్పంచ్ కొంత కొమురమ్మ చేతుల మీదుగా ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగారపు అజయ్ ఆదాం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు తన తండ్రి గంగారపు ఆదాము ఆశయాలను కొనసాగిస్తూ ఆయన స్మారకార్థంగా నిరుపేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సమాజ సేవే లక్ష ్యంగా ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.పోలుమారి ప్రవీణ్, సిలువయ్య, ప్రేమన్న, గంగారపు శ్యాంసుందర్ రాజు, మధు, అరుణ్, మాచర్ల మాలకి, మధులిక, శిరీష, మానస తదితరులు పాల్గొన్నారు.

## మూడు రంగుల జెండా ఎగరవేసిన ఏపూరి సోమన్న



**తిరుమలగిరి జనవరి 26 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు రంగుల జెండాను 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర సాంస్కృతిక సలహా మండలి సభ్యులు ఏపూరి సోమన్న సోమవారం నాడు ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు ఈ జెండా పండుగ అని అన్నారు అలాంటి మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో గిలకత్తుల రమేష్ గౌడ్ గిలకత్తుల రాము గౌడ్, చింతకింది మురళి రవి శ్రీనివాస్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు బహుమతులు పంపిణీ.

**తిరుమలగిరి జనవరి 26 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండల కేంద్రంలోనిబీసీ కాలనీ గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అక్కల నరేష్ ఆధ్వర్యంలో పిల్లలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఆయన సూచించారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు పారిదోషకంగా అప్పుడప్పుడు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తే వారికి సంతోషంగా ఉంటుందన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యను అందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏదైనా సహకారం అందించడానికి నేనెప్పుడైనా ముందుంటానని ఆయన చెప్పారు.

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడి తండ్రికి ఎమ్మెల్యే నివాళి

**తుంగతుర్తి. జనవరి 26.ప్రభాతవార్త.**



ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్ తండ్రి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే మందుల సామెలు సోమవారం మండల పరిధిలోని వెంపటి లోని వారి నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ .5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి ధైర్యం కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య,తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,వెంపటి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదర బోయిన రవి నాయకులు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, అబ్బగాని సత్యనారాయణ, పులుగుజ్జ యాకయ్య, సగ్గం నరసయ్య, సూదగాని రాజయ్య,జెట్టి సోమయ్య, భాష బోయిన వెంకన్న,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతి ప్రధానం.

**తుంగతుర్తి. జనవరి 26. ప్రభాతవార్త.**




పేదలకు లైన్స్ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలు మరువలేనివని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందని లైన్స్ క్లబ్ ఉపధ్యక్షులు తల్లాడ కేదారి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఇటీవల జనవరి 26 గణతంత్ర దినోత్స్నవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు లైన్స్ క్లబ్ సభ్యులు పులుసు యాదగిరి గౌడ్ ఆర్థిక సహకారం తో మొదటి బహుమతి, కీర్తిశేషులు ఒరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం ద్వితీయ బహుమతిని ప్రధానం చేశారు. లైన్స్ క్లబ్ సేవలను పేద విద్యార్థుల సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. రానున్న రోజులో విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, పెన్నులు, ప్యాడులు, జనరల్ నాలెడ్జి బుక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, కోశాధికారి గుండ గాని రాము, లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్లు ఒరుగంటి శ్రీనివాస్ ,ఒరిగంటి సుభాష్ ,వంగాల వెంకన్న ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపన .

**తుంగతుర్తి. జనవరి 26. ప్రభాతవార్త.**

ంద్రం లో ప్రజలకు ,ప్రయానికుల కోసం నియోజకవర్గ కేంద్రానికి వివిధ అవసరాల కోసం వచ్చి వెళ్లే ప్రజలకు టాయిలెట్లూ లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఈ పబ్లిక్ టాయిలెట్ ఉపయోగ పడుతాయని స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు. సోమవారం ప్రధాని మోడీ స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో టాయిలెట్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. గడచిన పది సంవత్సరాల కాలంలో ఎంతోమంది ప్రజా ప్రతినిధులు వచ్చినప్పటికీ, టాయిలెట్ నిర్మాణం చేపట్టకపోవడం విచారకరమైన విషయం అన్నారు. త్వరితగతన పూర్తి చేయుటకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు , ఉపసర్పంచ్ శ్రీను , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన అధికారుల సంఘం కమిటీ ఎన్నిక.

**తిరుమలగిరి జనవరి 26 ప్రభావత వార్త.**

తిరుమలగిరి మండలంలో పనిచేస్తున్న గ్రామ పరిపాలన అధికారుల సంగం కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులను సోమవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా జానీమియా. ఉపాధ్యక్షునిగా ఎస్ కే ముస్తఫా. కార్యదర్శిగా ఎన్ జీవన్. కోశాధికారిగా ఎం మధుసూదన్. గౌరవ సభ్యులుగా ఎం వెంకటేశ్వర్లు. వెంకటరత్నం . జానీ పాషా. ఇస్మాయిల్. సంఘం గౌరవ సలదారులుగా ఎండి జానీ మహ్మద్. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తాటిపాముల కార్యదర్శి కి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు.

**తిరుమలగిరి జనవరి 26 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న వి రాజు 77గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను తాటిపాముల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వి. రాజు కు జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఉత్తమ కార్యదర్శి అవార్డుతో సత్కరించారు అవార్డు గ్రహీత రాజు మాట్లాడుతూ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా అందరి సహకారంతో ప్రజలు మనలను పొద్దే విధంగా పని చేస్తారని ఆయన అన్నారు నాకు సహకరించిన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కండేయ పద్మశాలి సంగం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట టౌన్, జనవరి 26, ప్రభాతవార్త**



; జిల్లా కేంద్రంలో సోమవారం మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టకోల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కండేయ పద్మశాలి సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మార్కండేయ పద్మశాలి సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి భిక్షం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు పెండెం కృష్ణ హాజరై మాట్లాడారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, అనంతరం 1950 జనవరి 26 తారీఖున సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర్య భారత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని చెప్పారు. భారత రాజ్యాంగం అమలులో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజేంద్రప్రసాద్ వంటి ఎందరో మహనీయులు కృషి చేశారని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని, పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు పద్మశాలి సంఘం నాయకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట వీరయ్య, మిట్ట కోల కోటయ్య,కలిశెట్టి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వరకాల శ్రీనివాస్, మిట్టకోల రవి, మిట్టకోల ఉపేందర్, గంజి రవి, దేవరశెట్టి ప్రభాకర్, గంజి సైదేశ్, కేతం వెంకటేశ్వర్లు, కేతం రమేష్, తదితరులు పాల్గొన్నారు.గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సూర్యాపేట: జిల్లా కేంద్రంలో సోమవారం మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టకోల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కండేయ పద్మశాలి సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మార్కండేయ పద్మశాలి సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి భిక్షం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు పెండెం కృష్ణ హాజరై మాట్లాడారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, అనంతరం 1950 జనవరి 26 తారీఖున సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర్య భారత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని చెప్పారు. భారత రాజ్యాంగం అమలులో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజేంద్రప్రసాద్ వంటి ఎందరో మహనీయులు కృషి చేశారని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని, పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు పద్మశాలి సంఘం నాయకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట వీరయ్య, మిట్ట కోల కోటయ్య,కలిశెట్టి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వరకాల శ్రీనివాస్, మిట్టకోల రవి, మిట్టకోల ఉపేందర్, గంజి రవి, దేవరశెట్టి ప్రభాకర్, గంజి సైదేశ్, కేతం వెంకటేశ్వర్లు, కేతం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త**



జనవరి 26 కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హిల్ కాలనీ కమల నెహ్రూ హాస్పిటల్ పక్కన మరియు బస్ స్టేషన్ ఆవరణం నందు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి.. మాయ కోటి శంకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,.. చెరుకుపల్లి వాసు.. గుంటి కోటేశ్వరరావు జనార్ధన్... నరేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు,మహిళ నాయకులు , కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి

### రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు మెట్టు నర్సింహ



**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో బోరు బావులు వట్టిపోయి వరి పొలాలు ఎండిపోవడంతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు మెట్టు నర్సింహ డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందనే నమ్మకంతో ఎక్కువ మంది అన్నదాతలు అప్పులు చేసి పంటలు సాగు చేశారు. అయితే నాట్లు వేసిన నెల రోజుల లోపే బోరు బావుల్లో నీరు ఎండిపోవడంతో వరి పొలాలు ఎండిపోతుండటాన్ని చూసి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు వెంటనే గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయిలో ఎండిపోయిన పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, నష్టపరిహారం ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య

### ముత్యాలమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వద్ద నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య సోమవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పంచాయతీ పాలకవర్గం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారి సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల మద్దతుతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొనసం శేఖర్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య తదితరులు పాల్గొన్నారు

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త,** తెలుగు వార్త దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం మండలంలోని పందెనపల్లి గ్రామ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తాపత్రిక సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రజా సమస్యలను బాధ్యతాయు తంగా రాసి, ప్రజల గొంతుకగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గద్దపాటి వీరేందర్, వార్డు సభ్యులు కావటి శైలజ, నిమ్మనగోటి పాపమ్మ, గద్దపాటి గీత, గద్దపాటి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండావిష్కరణ..
## పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో బీసీ కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఆగ్రామానికి చెందిన మహమ్మద్ బియ్యమ్మ జ్ఞాపకార్థం, ఆమె కుమారుడు మహమ్మద్ జహంగీర్, మాజీ వార్డు సభ్యురాలు మహమ్మద్ ఫాతీమా సోమవారం ఆపాఠశాలలో జరిగిన వేడుకల్లో పాల్గొని బియ్యమ్మ ఫౌండేషన్ తరుపున మైక్ సెట్‌ను బహుకరించారు. అంతకుముందు, ఒకటో వార్డులోని తమ స్వగృహం వద్ద బియమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ జెండాను జహంగీర్ దంపతులు ఆవిష్కరించి, జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలను కాపాడుతూ హక్కుల కోసం పట్టుదలతో పాటుపడాలని సూచించారు. స్వాతంత్రం కోసం మన



జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం వంటి గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బియ్యమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ జాహిద్, మహమ్మద్ షాహిద్, మహమ్మద్ ఆసిఫ్, గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, నాగరాజు, మామిడి హనుమంతు, మామిడి స్వామి, లోడే రామకృష్ణ, పాకాల చంద్రయ్య, మహమ్మద్ గౌస్, మున్నూరు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ క్రీడాకారుని సన్మానం

**చిట్యాల, జనవరి 26, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో జాతీయ హాకీ క్రీడాకారుడు కట్ల అఖిల్ నందన్ కు ఘనంగా సన్మానించారు. కట్ల అఖిల్ నందన్ ఈనెల 12 నుంచి 17 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోనీ ఉదయపూర్ లో జరిగిన జాతీయస్థాయి హాకీ క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ క్రీడా ప్రతిభ ను కనబరిచిన కట్ల అఖిల్ నందన్ తెలంగాణ రాష్ట్ర తరుపున అండర్ 19 విభాగంలో ఎంపికయ్యాడు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన అఖిల్ నందన్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడైన గంగాపురం రాము శిక్షణలో ఏడవ తరగతి నుండి హాకీ క్రీడా నైపుణ్యాలను నేర్చుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థి జాతీయస్థాయి తెలంగాణ రాష్ట్రం తరుపున హాకీ క్రీడలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని, అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిట్యాల, జనవరి 26, ప్రభాతవార్త**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చిట్యాల లో ఘనంగా నిర్వహించు కున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ జండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ విజయ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో జయలక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ నాగరాజు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, పాటి మాధవరెడ్డి, పందిరి శ్రీనివాసులు, ఇబ్రహీం, చికిలంమెట్ల అశోక్, సిలివేరు శేఖర్, కొనసం అశోక్ తదితరులున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### వాడవాడనా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 26** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలమంతట సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆశ్రమాలు, ప్రధాన కూడళ్లలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లు అర్పించారు. పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, రక్షకభట నిలయంలో స్థానిక ఎస్సై పందిరి విష్ణుమూర్తి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమేష్, నార్కట్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో, గ్రంథాలయంలో స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయకుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానా ధ్యాపకులు రాములు, ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాల నిర్వాహకులు, అన్ని బ్యాంకులు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో ప్రజా ప్రతినిధులు, నాయకులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు. దేశ స్వాతంత్రం తర్వాత నిర్దిష్టమైన విధివిధానాలు ఉండాలని తీర్చిదిద్ది నటువంటి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుని తలచుకుంటూ సమాజంలో సమన్యాయం ఉండే విధంగా ప్రతి ఒక్కరూ, ఆనాటి రాజ్యాంగ నిర్మాతల స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో ఆయా కార్యాలయాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు, యూనియన్ల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందచేత

**చిట్యాల, జనవరి 26, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన షేక్ బిక్కు మియా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ 50 కిలోల బియ్యాన్ని బిక్కుమియా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆగు అశోక్ యాదవ్, కంభంపాటి సతీష్, రావుల వెంకన్న తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లింపుకై బీజేపీ ఎంఎల్సీల 24 గంటల ధర్నాకు సంపూర్ణ మద్దతు

కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త,



తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్ల పిఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల సత్వర చెల్లింపులకై తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, మల్కా కొమరయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఈనెల 27న మంగళవారం రోజున ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించ తలపెట్టిన 24 గంటల ధర్నాకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్గొండ జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నా మని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్, రేణికుంట్ల రాజశేఖర్ సయుంక్తంగా తెలియజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు సత్వరం మంజూరు చేయాలని మరియు పీఆర్సీ అమలు చేయాలని డిమాండు చేశారు. ఎమ్మెల్సీలు చేపడుతున్న దీక్షకు ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని, ఈ దీక్షకు జిల్లాలో ఉన్న పెన్షనర్లు పూర్తి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఇరుగు శ్రీరాములు, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్,పొనుగోటి రవీందర్ రావు, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి,కంచనపల్లి విజయకుమార్, అలుగుపల్లి పాపిరెడ్డి పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 26



నార్కట్పల్లి మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమార సంఘం గ్రామ శాఖ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి నియోజకవర్గ ఇన్చార్జ్ నిమ్మకోటి నిమ్మనగోటి వెంకన్న నార్కెట్పల్లి మండల శాఖ అధ్యక్షుడు మిడిదొడ్డి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని కుమార సంఘం కార్యక్రమాలను వివరించారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కుమ్మర సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా ఒరుగంటి సైదులు, ఉపాధ్యక్షులుగా ఒరుగంటి చిన్న సైదులు, ఒరుగంటి శివ, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి మహేష్, గౌరవాధ్యక్షులు ఒరుగంటి రాములు, కోశాధికారి ఏరు కొండ వేణు, సహాయ కార్యదర్శిలు ఒరుగంటి చిన్న శివ, గణేష్, సలహాదారు ఒరుగంటి సత్తయ్య, శంకరయ్య,బొడ్డుపల్లి యాదయ్య,ఒరుగంటి పెద్ద సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవలి నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో కుమ్మర సామాజిక వర్గం నుండి ఇద్దరు వార్డు సభ్యులుగా ఎన్నికైన ఏడుకొండల వేణు ఒరుగంటి శివ లను జిల్లా కమిటీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, కుమ్మరి సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహశీల్దారుగా హన్మంతు శ్రీనివాస్ గౌడ్

**డిండి, జనవరి 26, ప్రభాతవార్త,** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ తహశీల్దార్ గా డిండి మండల తహశీల్దార్ హను మంతు శ్రీనివాస్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన అవార్డుల ప్రధానంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ ను పలువురు రెవెన్యూ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సర్పంచులు అభినందించారు.



## కట్టంగూర్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త,



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జాతీయ పండుగకు ఘనత చేకూర్చారు. పాఠశాల ప్రాంగణంలోని క్రీడా మైదానంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సభలో గ్రామ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను విద్యార్థులు ఆచరణ లో పెట్టాలని, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించా ల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి భావం విద్యార్థులలో పెంపొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్క రించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన విద్యార్థినీవిద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు ఐతగోని సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు

## డిండిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

డిండి, జనవరి 26, ప్రభాతవార్త,



డిండి మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నూతన సర్పంచులు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై బాలకృష్ణ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపల్ శిరీష, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఉపాధిహామీ భవనం వద్ద ఏపిఎం, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎస్పీ వెంకన్న ఐటిఐ కళాశాల యందు ప్రిన్సిపల్ రాధా కృష్ణ, వెటర్నరీ హాస్పిటల్ నందు డాక్టర్ వెంకటేష్, ప్రైమరీ పాఠశాల నందు హెడ్మాస్టర్ రామారావు, జిల్లా పరిషత్ పాఠశాల యందు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి, ఆదర్శ పాఠశాల యందు ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, బీసీ హాస్టల్ ఎస్సీ హాస్టల్ వద్ద వార్డెన్ లు నాగరాజు, ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద డాక్టర్ ఇక్బాల్ ఎమ్ ఆర్ సి భవనం వద్ద ఎంఈఓ గోపియా నాయక్, అంగన్వాడి సెంటర్ల వద్ద లావణ్య, సత్యవాణి, చంద్రకళ, చైతన్య, యువజన సంఘం వద్ద షటిల్ కోర్టు క్రీడా మైదానం వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## అర్ధం లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త జనవరి 26** ఎంతోమందికి కడుపునిండా అన్నం పెడుతున్న మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమంలో భాగంగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 485 రోజున కీ,శే, అర్ధం లక్ష్మయ్య 21వ వర్ధంతి జ్ఞాపకార్థంగా వారి కూతురు అల్లుడు గంధం భాస్కర్ మంజువాణి 100 మంది నిరుపేదలకు, నిస్సహాయులకు ,బాటసారులకు, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలు గంధం భాస్కర్ దంపతులు మాట్లాడుతూ మా మామ నిజాయితీకి మారుపేరుగా బ్రతికాడు, 100మంది నిరుపేదలకు సహాయం చేసేవారు. ఇప్పుడు నిజమైన నిరుపేదల ఆకలి తీర్చటం గొప్ప సంతోశాన్ని ఇచ్చిందని,ఇంతటి పెద్ద కార్యక్రమం నడుపుతున్న ధైద నాగరాజు కి ధన్యవాదములు తెలిపారు. మన జీవితంలో ముఖ్యమైన రోజులని ఇక్కడ జరుపటం పుణ్యంకార్యంగా భావించాలని కోరారు.

## ఉత్తమ తహసిల్దార్ వెంకటేశ్వరరావు

నార్కట్ పల్లి, ప్రభాతవార్త జనవరి 26 .



రెవెన్యూ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తహసిల్దార్ వెంకటేశ్వర రావుకు అవార్డు వచ్చింది.సోమవారం నల్లగొండ పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్,అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్, చేతుల మీదుగా, ఉత్తమ తహసిల్దార్ గా ఎల్ వెంకటేశ్వర్రావు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ ఖాజా, ఆర్ ఐ తరుణ్, ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ, పలువురు తహసిల్దార్ను అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వార్త కృషి

మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి



**కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి వార్త దినపత్రిక ఎంతగానో కృషి చేస్తుందని కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి అన్నారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలో వార్త దినపత్రిక రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు పత్రిక రంగంలో వార్త దినపత్రిక ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తుందన్నారు. పాఠకుల అభిమానంతో వార్త దినపత్రిక మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ దోమల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ముత్యాల వెంకన్న గౌడ్, ఐతగోని నర్సింహగౌడ్, గోషిక అంజన్ కుమార్, మర్రి రాజరత్నం, కానుగు లింగయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, గంటకంపు లింగయ్య, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్, బొమ్మగాని మహేష్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరకల సైదులు గౌడ్, మేడి విజయ్, మద్దెల గణేష్, ఐతగోని సత్యనారా యణ గౌడ్, అంతటి అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త,



లయన్స్ క్లబ్ ద్వారా గ్రామాల్లో అందిస్తున్న సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కురుమర్తి సర్పంచ్ దార సత్తమ్మ బిక్షం అన్నారు. లయన్స్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంబు లింగారెడ్డి, జోన్ చైర్మన్ బుడిగ శ్రీనివాస్ తో కలిసి ఆమె సోమవారం కురుమర్తి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో 200 మందికి కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించారు. 25 మందికి ఉచితంగా అద్దాలు అందజేయడం తో పాటు 43 మందిని కంటి ఆపరేషన్ కు రెఫెర్ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు ఆకవరపు బ్రహ్మచారి తల్లి సక్కుబాయమ్మ జ్ఞాపకార్థం కురుమర్తి గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములుగౌడ్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, పంచాయతి కార్యదర్శి శ్రవణ్ కుమార్, టెక్నీషియన్ స్వాతి, క్లబ్ సభ్యులు బసవోజు వినోద్ కుమార్, కడారి మల్లికార్జున్, బొడ్డుపల్లి వెంకన్న గోషిక ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల దాహార్తి తీర్చడానికి లస్సీ ప్యాకెట్ల పంపిణీ

నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 26



నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మ బ్రహ్మోత్సవాలలో భాగంగా సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి లస్సి ప్యాకెట్లను హెరిటేజ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చెందినటు వంటి హెరిటేజ్ కంపెనీ నార్కట్పల్లిలో స్థాపించి ఎన్నో సంవత్సరాలు అవుతుంది. గత అనేక సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల దాహాన్ని తీర్చడానికి సంస్థ నుండి భక్తులకు లస్సీ ప్యాకెట్లను పంపిణీ చేస్తూ ఉన్నారు ఇదే క్రమంలో సోమవారం స్వామి అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఎండ తాకిడికి చల్లని లస్సీ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీ ప్రభాకర్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు, చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకానీ కృష్ణయ్య, దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్,మాజీ దేవస్థాన చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి ,ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,దొడ్డి యాదయ్య,కుకూట్ల గణేష్,మల్గ శంకర్,చీర లింగస్వామి,మందుల నర్సింహా,గౌరిదేవి లక్ష్మయ్య, మోటే నాయకులు కూకుట్ల శ్రీకాంత్,మిట్ట వెంకట్ రెడ్డి,గౌరీదేవి రాజు,గాదరి వెంకటేష్,అమరేందర్ రెడ్డి,కట్ట సాయి, హెరిటేజ్ సిబ్బంది తదితరులు పాలొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 26** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం ప్రజలు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక,రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం పెద్ద ఎత్తున పోరాడుతుందని అన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. దేశ సంపదను లూటీ చేస్తూ కార్పొరేట్లకు దోచి పెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టడం కోసం ఈ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ సమ్మె జయప్రదని కై అన్ని రంగాల కార్మికులు, కర్షకులు రైతు,కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలి కార్మికులు లింగస్వామి, పాలె రమేష్, మేడి ఉపేందర్, లింగాల వీరయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ మండలంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 26

మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే వేముల వీరేశం జెండా ఆవిష్కరించారు అనంతరం మున్సిపల్ ఆఫీస్ ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీవో గవర్నమెంట్ హాస్పిటల్ ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ 77వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా గణతంత్ర వేడుకలకు వచ్చిన మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు స్వతంత్ర సమరయోధులకు అధికారులకు పాత్రికేయులకు విద్యార్థిని విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈరోజు మనందరికీ పండుగ రోజు ప్రపంచంలోనే గొప్ప సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశంలో నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నాం భారతదేశ స్వతంత్రం కోసం పోరాటం సాధించిన అమరవీరులకు భారత రాజ్యాంగం రూపొందించిన



రాజ్యాంగ వేత్తలకు ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం వివిధ వర్గాలకు ముఖ్యంగా సమాజంలో అణగారిన అణిచివేతకు గురి అయిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏసు పాదం మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పన్నాల రాఘవరెడ్డి లింగాల వెంకన్న సిగ శ్రీనివాస్ గౌడ్ కల్లుగీత పారిశ్రామిక సంగం చైర్మన్ వెంకన్న గౌడ్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ రాచకొండ సునీల్ గౌడ్ బానోతు వెంకన్న గడ్డం స్వామి వీరు బిక్షం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దర్శకోటి సైదులు లక్ష్మీనారాయణ గౌడ్, పోతుల రవీందర్ సైదులు గౌడ్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి వంద బడికి చందా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గ్రామస్తులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 26** మన ఊరు మనబడి అంటూ తమ గ్రామంలోని పాఠశాలను అభివృద్ధి పరుచుకునేందుకు గ్రామస్తులంతా ముందుకు తరలివచ్చిన వైనం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. నార్కట్పల్లి మండలం లోని కొండపాక గూడెం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులంతా ముందుకు వచ్చి ఇంటికి 100 బడికి చందా అనే కార్యక్రమాన్ని చేపట్టాలని పాఠశాల యాజమాన్యం,గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పాల్గొని ఇంటికి 100 బడికి చందా కార్యక్రమాన్ని మొదటగా పాఠశాలకు తనవంతు చందా ఇచ్చి ప్రారంభించారు మాజి గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి సుధాకర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దాసరి మల్లేష్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు దాసరి శివరాణి శివరాజు, కళ్యాణి,స్వప్న,ఇందిరా, గోపాల్,పరమేష్,మాజీ సర్పంచ్ మల్లేష్,మాజీ ఉపసర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, వల్కి శంకర్,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తిరుగుడు నగేష్, వైస్ చైర్మన్ దాసరి శివకుమార్, గ్రామ పెద్దలు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా స్వామివారి కల్యాణోత్సవం

చెరువుగట్టుపై కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించిన డి.ఎస్.పి




**నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 26** లక్షలాదిమంది వచ్చి దర్శించుకుని తరించేటువంటి చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలలో ముఖ్యఘట్టమైనటువంటి శ్రీ స్వామివారి కల్యాణోత్సవం ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య శాంతియుతంగా నిర్వహించేందుకు డిఎస్పి శివరాం రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆద్యంతం శాంతియుతంగా నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం కళ్యాణోత్సవం అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ వేలమంది పోలీసులతో నిరంతర నిఘా వ్యవస్థతో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా నిర్వహించామని తెలిపారు పార్కింగ్ సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తులకు ఎక్కడ ఎటువంటి అసౌకర్యాలు ఏర్పడకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఉత్సవాల బందోబస్తుకు జిల్లాలోని అన్ని మండలాల నుండి సిఐ ఎస్ఐ ఏఆర్పి కానిస్టేబుల్ స్థాయి అధికారులు అందరి సేవలు వినియోగించుకున్నామని, ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషిచేసిన వారందరికీ పత్రికా విముఖంగా అభినందనలు తెలిపారు. భక్తులు పోలీసులకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మంగళవారం రాత్రి తెల్లవారితే బుధవారం జరగనున్న అగ్నిగుండాలు కార్యక్రమానికి కూడా భక్తులు ఇదేవిధంగా సహకరించాలని కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కట్టంగూర్, జనవరి 26, ప్రభాతవార్త,



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కట్టంగూరు మండలంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కోమటి భాస్కర్,ఓరుగంటి హరిబాబు,బొడ్డుపల్లి ఆంజనేయులు,మండల నాయకులు నర్సింగ్ సుధాకర్, అయిత గోని శివ, బత్తిని నాగరాజు, జలంధర చారి, బూతు అధ్యక్షులు అంతటి రాజు, పెద్ది సతీష్, బొడ్డుపల్లి కోటేష్, పబ్బు వినయ్, యువ నాయకులు పబ్బు ప్రశాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గ్రామపంచాయతీలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన గ్రామ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్

**చందంపేట ప్రభాత వార్త 26** నల్లచలముల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ నల్ల చలమూల గ్రామపంచాయతీ కార్యా లయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు జాతీయ గీతాన్ని అలపించినారు రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నివాళిని అర్పించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోలగోని సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రతి ఒక్క భారతీయుల్లో దేశభక్తి బాధ్యత భావనను మరింత బలపరిచేలా గొప్ప పర్వదినంగా ఆయన పేర్కొన్నారు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలంటూ విధులను నిర్భర్ధించడంతో నిర్వహించవలసిన అవసరం ఉందని ప్రజా సమస్యల విలువలను సామాజిక సమానత్వం న్యాయ అభివృద్ధి లక్ష్యాలను మరిన్ని విస్తృతంగా ప్రజల కొరకు తీసుకువెళ్లిన బాధ్యత మన అందరికీ ఉందని తెలిపారు దేశ అభివృద్ధి ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు జాతీయ పతాకం ఎగరవేసిన అనంతరం ప్రతి వీధి వీధి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తీర్చేలా గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలియజేశారు అలాగే ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులు సిద్ధపరచాలని ప్రతి ఇంటికి మీరు వచ్చేలా తెలియజేశారు గ్రామంలోని కంప చెట్లను తొలగించి ప్రతి ఇంటికి ఇంకా ఇంకుడు గుంతలు కూడా తీసుకోవాలని తెలియజేశారు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా వేరు స్థానికుడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

